RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :70 | శనివారం 06 డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



8లో

పెళ్లి వేడుకలో దుప్పి మాంసం



8లో

ఆర్‌బిఐ మరోమారు కీలక నిర్ణయం




## నాకు ఓపిక ఉంది..
# కొట్లాడే దమ్ముంది

**నర్సంపేటలో రూ.532 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

- బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధిని గాలికి వదిలేశారు
- ఫామ్‌హౌజ్‌లు కట్టుకుని వేలకోట్లు వెనకేసుకున్నారు
- వరివేస్తే ఉరి అని రైతులను బెదరించారు
- సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం
- రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నాం
- రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం
- 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నాం
- ఉచిత విద్యుత్‌కు పేటెంట్ కాంగ్రెస్ మాత్రమే
- హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ధి చేస్తున్నాం
- ప్రజాపాలన విజయోత్సవ సభలో సిఎం రేవంత్ రెడ్డి




2లో..

కాకతీయ కాలం నుంచి ప్రపంచానికి పోరాట పంథాను చాటిచెప్పిన వరంగల్ గడ్డ, సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, దాశరథి కృష్ణమాచార్యులు, కాళోజీ నారాయణ రావు, పీవీ నర్సింహరావు నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రొ జయశంకర్ ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలుస్తారు. వారి స్ఫూర్తిగానే ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. నిరుపేదలు, దళిత, గిరిజన, ఆదివాసీ, మైనారిటీ పిల్లలు చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన చదువులు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. తాతముత్తాల కాలం పది తరాలుగా వృత్తులు చేసుకుంటూ వచ్చినా బతుకులు మారలేదు. చదువొక్కటే మన బతుకుల్లో మార్పు తీసుకొస్తుంది.

## హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో విచారణ

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ**



హైదరాబాద్: ,**మనసాక్షి:**హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హిల్ట్ పాలసీపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్లు దాఖలు చేశారు. 9,292 ఎకరాల భూ కేటాయి ంపుల విషయంలో రూపొందించిన జీఓ నిబంధనలకు విరుద్ధంగా ఉందని హైకోర్టుకు ఆయన తెలిపారు. దీనిపై సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేయించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ఉన్న రికార్డులను సీజ్ చేసి ఫోరెన్సిక్ ఆడిట్ చేయించాలని కోర్టుకు విన్నవించారు. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. వెంటనే రిప్లై ÷ల్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 29వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు.



## రూ.3,862 కోట్లు దాటిన హెచ్ఎండీఏ ఆదాయం

**కోకాపేటలో నాలుగో విడత వేలం..**

హైదరాబాద్: ,మనసాక్షి:హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ హెచ్ఎండీఏ కోకాపేటలోని నియోపోలిస్‌లో వేలంపాటను విజయవంతంగా పూర్తి చేసింది. వేలంలో ఈసారి హెచ్ఎండీఏ ఆదాయం రూ.3,862 కోట్లు దాటింది. నియోపోలిస్ స్థలాలకు భారీగా డిమాండ్ ఉండటంతో పలు రకాల వ్యాపార, వాణిజ్య సంస్థలు పోటీపడి భూములను దక్కించుకున్నాయి. శుక్రవారం నిర్వహించిన ఈ-వేలంలో 1.98 ఎకరాల గోల్డెన్ మైల్ స్థలాన్ని హెచ్ఎండీఏ ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎకరా రూ.77.75 కోట్లకు దక్కించుకుంది. దీంతో ఇప్పటి వరకు నాలుగు విడుతలుగా జరిగిన వేలం పాటలో హెచ్ఎండీఏ ఆదాయం గతేడాది కంటే 87 శాతం వృద్ధి సాధించింది.



## భారత్,రష్యాల
# శాంతిమార్గం

**భారత్ ఎల్లప్పుడూ శాంతిపక్షమే**

**దైత్యంతోనే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాల పరిష్కారం**

**పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ**

- భారత్‌తో బంధం మరింత బలోపేతం
- భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం
- ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం
- అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు
- సొంత కరెన్సీలతో వ్యాపారానికి చేరువగా ఉన్నాం
- అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలసి నడుస్తాం
- ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ సూచనలు స్వాగతిస్తున్నాం

మోడీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్

2లో..

భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ ..

## అధైర్యపడొద్దు..

**వచ్చేది భారత రాష్ట్ర సమితి ప్రభుత్వమే**



హైదరాబాద్:,**మనసాక్షి:** “మనకు అన్ని కాలాలు అనుకూలంగా ఉండవు. కొన్ని సమయాల్లో కష్టాలు వస్తాయి. వాటికి వెరవకూడదు. మళ్లీ వచ్చేది భారత రాష్ట్ర సమితి ప్రభుత్వమే. తెలంగాణ పల్లెలకు తిరిగి మంచి రోజులు వస్తాయి. అప్పటిదాకా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్యపడొద్దు. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అందించిన స్ఫూర్తి.. స్వయంశక్తితో పల్లెలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు నడవాలి” అని భారత రాష్ట్ర సమితిఅధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసా ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దత్తత తీసుకున్న.. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రవెల్లి, నర్సన్నపేట గ్రామాల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన సర్పంచులు, వార్డు మెంబర్లు శుక్రవారం ఎర్రవల్లి నివాసంలో కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. సాదరంగా ఆహ్వానించి, శాలువాలతో సత్కరించిన కేసీఆర్.. వారికి మిఠాయిలు పంచారు. వారి యోగ క్షేమాలు, గ్రామాల్లో మౌలిక వసతులు, పంటల పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కేసీఆర్ మాట్లాడుతూ.. “నూతన సర్పంచులు గొప్ప ఆలోచనలతో తమ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించుకోవాలి. గంగదేవిపల్లి లాంటి అభివృద్ధి చెందిన గ్రామాలను ఆదర్శంగా తీసుకోవాలి.

## మల్కాజిగిరిలో.. ఆకాశన్నంటుతున్న
# అక్రమ నిర్మాణాలు

**మేడ్చల్ మల్కాజిగిరి , డిసెంబర్ 5 మన సాక్షి**



మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో నిబంధనలతో కట్టడాల కంటే అక్రమ నిర్మాణాలే ఎక్కువ. అధికారులకు ముడుపులు చెల్లించుకుంటే చాలు ఎన్ని అంతస్తుల భవనం అయినా నిర్మించుకోవచ్చు. అక్రమ నిర్మాణాలపై స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా.. పట్టించుకోకపోవడంతో సర్కిల్ పరిధిలో ప్రజలు విసిగిపోతున్నారు.

సర్కిల్ పరిధిలోని విమలాదేవి నగర్, న్యూ మిర్జాలగూడ, సాయి నగర్, కాకతీయ నగర్, నేరేడ్మెట్, యాప్రాల్, ఇలా చెప్పుకుంటూ పోతే ఆరు డివిజన్లో ఆకాశాన్నంటే విధంగా లెక్కలేనన్ని నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని అనంత సరస్వతి నగర్ మెయిన్ రోడ్ లో సెల్లార్, అధిక ఫ్లోర్, పెంట్ హౌస్, నిర్మాణం. మెయిన్ రోడ్ లోనే కండ్లకు కట్టినట్టు కనిపిస్తుంటే పట్టించు కోవడం లేదు. అనధికార సెల్లార్లు, అధిక ఫ్లోర్ లు, పెంట్ హౌస్ లు అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. దీనివలన ప్రభుత్వా ఆదాయానికి గండి పడుతుంది, ప్రజలకు నీరు, డ్రైనేజీ వనరులకు తీవ్ర ఇబ్బంది అవుతుందని స్థానికులు ఆవేదన మిగతా 8లో



## దేవాలయాల డబ్బు సహకా బ్యాంకుల
# కోసమా

**డిపాజిట్లను వెంటనే వాపస్ చేయాలన్న సుప్రీం**

**కేరళ ఆలయ కేసులో ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ:,మనసాక్షి:**ఆలయాలకు చెందిన డబ్బును ఇతరత్రా పనులకు వినియోగిం చరాదని సుప్రీం కోర్టు స్పష్టంచేసింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కో-ఆపరేటివ్ బ్యాంకులను రక్షించేందుకు ఉపయోగించొద్దంటూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేరళలో ఓ ఆలయానికి చెందిన సొమ్మును వాపస్ చేయడంలో కో ఆపరేటివ్ బ్యాంకులు తాత్సారం చేయడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ సొమ్ము పూర్తిగా దేవుడికి చెందినదని తేల్చి చెప్పింది. ఆ నిధులను ఆలయ ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగిం చాలని స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ వ్యాఖ్యలు చేసింది. సహకార బ్యాంకులకు ఆదాయ వనరుగా లేదా అవి మనుగడ సాగించేందుకు ఆలయ నిధులు ఉపయోగించొద్దని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది.

## గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వాన పత్రిక అందచేత



2లో..

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం



2లో..

- అర్బన్ ఏరియాల్లో కూడా బహుళ అంతస్థుల నివాసాలు
- హిల్ట్ పాలసీపై కెటిఆర్‌వి అర్థం లేని విమర్శలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

## సాయి ఈశ్వర్ మరణానాకి
# ప్రభుత్వానిదే బాధ్యత



2లో..

- బిసి రిజర్వేషన్లతో మోసం వల్లే అతను ఆత్మహత్య
- అతని కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు డిమాండ్

# భారత్,రష్యాల శాంతిమార్గం



న్యూఢిలీ: టెర్రరిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి
నడుస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది. అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాం. భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరంతరంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్- రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ.. ఆ దేశాభివృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతేడాది భారత్-రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి.. రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకారాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారని.. భారత్- యురేషియా ఆర్థిక సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్-రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులు తున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు.

మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్- రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు.

# జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం




పార్వతీపురం: చదువులో వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం చేశారని.. ఆ పరిస్థితిని తమ ప్రభుత్వంలో చక్కదిద్దామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో స్పష్టమైన విధానంతో ముందుకెళు తున్నామని వివరించారు.స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చదివారని.. రాష్ట్రంలోని విద్యార్థులను కూడా అదే స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. లోకేశ్ కోసం తాను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదని చెప్పుకొచ్చారు. ఏపీ విద్యశాఖలో నూతన ఒరవడి సృష్టిస్తానని లోకేశ్ అన్నారని.. ఈ విషయంలో తాను ఆశీర్వదించానని పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్‌ను శుక్రవారం నిర్వహించారు. మన్యం జిల్లా బామినిలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. తమ ప్రభుత్వంలో అత్యాధునిక విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఆ దిశగా ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలు పెంపొందించ డానికి విదేశాల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. వారి ద్వారా దశల వారిగా.. ఉపాధ్యాయులు అందరికీ.. ప్రపంచ స్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురి చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను గౌరవించడమే ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించటంతో పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు సీఎం చంద్రబాబు. కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకువస్తే రాష్ట్రంలో స్వర్ణాంధ్రా నినాదంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో పిల్లలు, ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి, ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుతారని తాను ఆశిస్తున్నానని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో వినూత్నమైన మార్పులు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ముస్తాబు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తీసుకువచ్చారని కొనియాడారు. ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని పాఠశాలలు, కళాశాలల్లో తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రస్తుతం వినూత్నమైన ఆలోచనలతో ముందుకెళ్తున్నారని.. నూతన ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని ప్రశంసించారు. ఈ ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమ్మిట్ నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలు అంటే తనకు చాలా ఇష్టమని.. అందుకే సీఎం చంద్రబాబును అడిగి విద్యాశాఖను తీసుకున్నానని ప్రస్తావించారు. తనకు పేరెంట్స్ మీటింగ్స్ అంటే చాలా భయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రకేసరి విద్యార్థి దశను ప్రస్తావించారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా రచయిత కారా మాస్టరు (కాళీపట్నం రామారావు) సేవలను కొనియాడారు. తాను చదువుకున్నప్పుడు ఎప్పుడూ తన తల్లిదండ్రులు పేరెంట్స్ మీటింగ్‌కు రాలేదని చెప్పుకొచ్చారు. పిల్లలు, తల్లిదండ్రుల త్యాగాలను మరవకూడదని సూచించారు. తల్లి ప్రేమ, తండ్రి త్యాగం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. తల్లికి చెప్పలేని ఏ పని కూడా చేయకూడదని సూచించారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. పాఠ్యపుస్తకాల్లోనూ.. కవర్ పేజీల్లో ఎక్కడ కూడా మహిళలు ఇంటి పని చేస్తున్న చిత్రాలు ప్రచురించకుండా తగ్గించామని చెప్పుకొచ్చారు. 906 పాఠశాలల్లో అనేక విద్యా సంస్కరణలు తీసుకువచ్చామని వివరించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత తీసుకువచ్చామని పేర్కొన్నారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతీసిన జగన్

నెల్లూరు: జగన్ అహంకారంతో మాట్లాడితే ఏ దేవుడు కూడా క్షమించరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హితవు పలికారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడినందుకు జగన్ వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై సోమిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నెల్లూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ అంటే అంత లోకువగా ఉందా అని ఫైర్ అయ్యారు. పరకామణి చోరీ కేసు విషయంలో అహకారంతో జగన్ మాట్లాడిన తీరును హిందూ సమాజం క్షమించదని వార్నింగ్ ఇచ్చారు. టీటీడీ హుండీ చోరీ చేస్తే తప్పేంటని అంటావా...? అని ఫైర్ అయ్యారు. పవిత్రమైన శ్రీవారి హుండీలో చేయి పెట్టినా తప్పు లేదన్నట్లుగా మాట్లాడుతావా...? అని మండిపడ్డారు. 'వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాత కోరికలు తీరిన భక్తులు తమ నగలను శ్రీవారికి సమర్పించుకుంటారని.. కానీ నువ్వు శ్రీవారినే నిలువు దోపిడీ చేసిన రకం. సీఎంగా ఉన్నప్పుడు శ్రీవారి విషయంలో నువ్వు అనేక పాపాలు చేశావు. ఆ పాపాలే శాపాలై నిన్ను 11 సీట్లకు పరిమితం చేసింది. అయినా ఇంకా విమర్శిస్తునే ఉన్నావు. శ్రీవారి హుండీ నుంచి రూపాయి తీసినా పాపమే... అలాంటింది పరకామణి చోరీ... ఏదో చిన్న చోరీ అంటావా..? నీకు ఎంత ధైర్యం. ఒకటి గుర్తుంచుకో.. నువ్వు చేసిన పాపాలకు ఎక్కడ దాకున్నా మీ దేవుడు కూడా అసహ్యించుకుంటారు. భగవంతుడి విషయంలో అహంకారపూరితంగా మాట్లాడిన నిన్ను మీ దేవుడు కూడా క్షమించరు. శ్రీవారి హుండీ విషయంలో జగన్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి. వైసీపీలోని హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు కూడా మరో మతాన్ని విమర్శిస్తే సమర్థించరని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.

# నాకు ఓపిక ఉంది..కొట్లాడే దమ్ముంది




వరంగల్: బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉండగా గత పదేళ్లలో భారీగా ఆస్తులు సంపాదించారు.. కానీ ఈ ప్రాంతం అభివృద్ధిని గాలికి వదిలేశారని సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ఆనాడు వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లేనని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం.. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తూ.. వరికి ప్రోత్సాహకాలిచ్చామని తెలిపారు. సన్న వడ్డుల పండిస్తే 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. ఉచిత విద్యుత్ పేటెంట్ మా పార్టీదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పాలకులు ఫాంహౌస్ లు కట్టుకున్నారు, విమానాలు కొన్నారు.. ఉద్యమగడ్డ వరంగల్ కు మాత్రం ఏమీ ఇవ్వలేదని ఘాటు విమర్శలు చేశారు. గత పాలకులు రైతు రుణమాఫీ చేయలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేసింది.. రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం.. 3 కోట్ల 10 లక్షల మందికి ఈ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. వరంగల్ విమానాశ్రయం కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడూ ప్రయత్నించలేదు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి కొత్తగా ఒక్క ఎయిర్‌పోర్టు ను కూడా సాధించలేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేటలో పర్యటించారు. రూ.532 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నర్సంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. వరంగల్ గడ్డకు చెందిన ఎందరో వీరులు తమ పరాక్రమాన్ని ప్రపంచానికి చూపారు. కాకతీయ యూనివర్సిటీ పోరాటాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తాయి. తెలంగాణ వస్తే.. సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ జిల్లా ప్రజలు ఆశించారు. కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదు. మీ ఓటునే ఆయుధంగా మార్చి.. గడీల పాలనను కూల్చారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తవుతోంది. వరి వేస్తే.. ఉరి వేసుకున్నట్టే అని ఆనాటి సీఎం కేసీఆర్ అన్నారు. ఈ ప్రభుత్వం మాత్రం.. రైతు పండించిన చివరి గింజ వరకు కొంటోంది. కాంగ్రెస్ వస్తే.. కరెంట్ ఉండదని ఆనాటి సీఎం దుష్ప్రచారం చేశారు. రైతు బంధు బంద్ అవుతుందని ప్రజలను బెదిరించారు. కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చాక.. రాష్ట్రాన్ని దోచుకున్న వారి పవర్ మాత్రమ్ కట్ అయ్యింది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌పై పేటెంట్ హక్కు ఉన్నది కాంగ్రెస్‌కు మాత్రమే. గత సీజన్‌లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లను రైతు భరోసా కింద ఇచ్చాం. ఈ దేశంలో వరి అత్యధికంగా పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా
ఇవ్వలేదు. రాష్ట్రంలో 1.10 కోట్ల రేషన్ కార్డుల ద్వారా.. 3.10 కోట్ల మంది లబ్దిదారులకు సన్నబియ్యం ఇస్తున్నాం. రేషన్ కార్డుల్లో కొత్తవారికి చేర్పులు, మార్పులకు అవకాశం కల్పించాం. సన్నబియ్యం ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నాం అని సీఎం అన్నారు. రేవంత్ తో సహా వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి. వరంగల్ ఎమ్మెల్యేలు, నాయకులు, అధికారులు సీఎం రేవంత్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నర్సంపేటపై వరాల జల్లు కురిపించారు సీఎం రేవంత్. రూ.532.24 కోట్లతో నర్సంపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల, వసతి గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ÷ఔ.82.56 కోట్లతో హన్మకొండ-నర్సంపేట-మహబూబాబాద్ రోడ్డు విస్తరణ, మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.17.28 కోట్లతో నర్సంపేట-పాఖాల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 56.40 కోట్లతో నర్సంపేట నుంచి నెక్కొండ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 20 కోట్లతో నర్సంపేట పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. వైఎస్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి పేదవాళ్లకు ఇచ్చారు.. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చి పేదల్ని మోసం చేశారు.. పేదల ఆత్మ గౌరవం పెంచేం దుకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.. 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ కు ఏమేమి ఉన్నాయో వరంగల్ కు కూడా అవే తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. మార్చి 31 లోపల వరంగల్ లో ఎయిర్ పోర్టును ప్రారంభించుకుంటామన్నారు. వరంగల్ లో అండర్ డ్రైనేజ్, ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించుకుంటాం.. సౌర విద్యుత్ ని ఉత్పత్తి చేసే బాధ్యతను మహిళలకు అప్పగించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.


## రంగంలోకి దిగిన కేంద్రప్రభుత్వం

న్యూఢిల్లీ: ఇండిగో సంక్షోభంపై విచారణకు కేంద్రం ఆదేశించింది. సంక్షోభం నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు వెంటనే కేంద్రం రంగంలోకి దిగింది. నిర్వహణాపరమైన లోపాల కారణంగా దేశీయ విమానయాన సంస్థ ఇండిగో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. దాంతో వేలాది మంది ప్రయాణికులు అవస్థలు పడుతుండగా.. ఈ గందరగోళం ఇప్పుడప్పుడే కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం రంగంలోకి దిగింది. శుక్రవారం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. భవిష్యత్తులో ఇలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా ఈ విచారణలో భాగంగా అధికారులు సిఫార్సులు చేయనున్నారు. ఇక ప్రస్తుత పరిస్థితులపై పౌరవిమానయాన శాఖ నిరంతరం సమీక్ష జరుపుతోంది. విమాన కార్యకలాపాలను సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రయాణికులకు ఎప్పటికప్పుడు అప్‌డేట్లు అందించేలా 24/7 అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. విమానయాన సంస్థలతో సమన్వయం, ప్రస్తుత సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే లక్ష్యంతో దీనిని అందుబాటులోకి తెచ్చారు. కంట్రోల్ రూమ్‌కు కాల్ చేయాల్సిన నంబర్లు 011-24610843, 011-24693963, 096503-91859 అని తెలిపింది. ఈ క్రమంలో ఇండిగో సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు నిర్ణయించినట్టు తెలిపింది. సంక్షోభానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. గత నాలుగైదు రోజులుగా ఇండిగో విమాన సర్వీసుల సామూహిక రద్దుతో తలెత్తిన సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ప్రభుత్వం నిర్ణయించినట్టు కేంద్ర విమానయాన శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇండిగో సర్వీసుల్లో ఎక్కడ పొరపాటు జరిగింది, ఇందుకు బాధ్యులెవరనేది దర్యాప్తులో గుర్తించి, అవరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. భవిష్యత్తుల్లో ఇలాంటి అంతరాయాలు తలెత్తకుండా, ప్రయాణికులకు కష్టం కలకుండా చూస్తామని వివరించింది. ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేదని, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, పేషెంట్లు, ఇతరులు అ÷-జ్గం÷ంట్ అవసరాల కోసం ప్రయాణాలు సాగిస్తుంటారని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సి ఉంటుందని పేర్కొంది. ÷÷-లట్ సర్వీసులు శనివారం నుంచి తిరిగి ప్రారంభమవుతాయని అంచనా వేస్తున్నామని, మూడు రోజుల్లోగా పూర్తిగా పునరుద్ధిస్తామని తెలిపింది.కాగా, నలుగురు సభ్యులతో కూడిన దర్యాప్తు కమిటీని కేంద్రం పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా ఇండిగో ఫ్లైట్స్‌కు కలిగిన తీవ్ర అంతరాయం, ఇందుకు దారితీసిన పరిస్థితులపై కమిటీ దర్యాప్తు చేసి నివేదికను 15 రోజుల్లోగా సమర్పించనుంది.

## గురువును దైవంగా భావించే సంస్కృతి మనది

పల్నాడు:గురువును దైవంగా భావించే అరుదైన సంస్కృతి మనదని, తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులే మనల్ని ఎక్కువగా ప్రభావితం చేస్తారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. చదువు చాలా బలమైన ఆయుధమని, లక్ష మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని అన్నారు. ఏ మాధ్యమంలో చదివామనేది ముఖ్యం కాదని.. విభిన్న అంశాలపై పట్టు సాధించడం ముఖ్యమని సూచించారు. అబ్దుల్ కలాం వంటి వారు తమిళ మాధ్యమంలో చదివి మిసైల్ మ్యాన్‌గా, రాష్ట్రపతిగా ఎదిగారని గుర్తుచేశారు. చిలకలూరిపేట ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించాలన్న మంత్రి లోకేష్ ఆలోచన అద్భుతమని డిప్యూటీ సీఎం ప్రసంసించారు. మైలవరపు కృష్ణ తేజ తాతగారు గుండయ్య పేరుతో కూడలి ఉండటం ఆయన సేవా నిరతిని గుర్తు చేసిందన్నారు. అప్పట్లో పెద్దలు పాఠశాలలకు స్థలాలు ఇచ్చేవారని, కానీ ఇప్పుడు కొందరు స్థలాలు లాక్కుంటున్నారని అగ్రహం వ్యక్తం చేశారు.ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ పలు కీలక విషయాల గురించి మాట్లాడారు. పిఠాపురంలో విద్యార్థుల మధ్య చిన్న గొడవను కులాలకు అంటగట్టారని మండిపడ్డారు. కేరళలో తల్లిదండ్రుల సంఘాలు చాలా బలంగా ఉంటాయని, క్రియాశీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాల కారణంగా పిల్లల బలాబలాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం కార్యక్రమం 67 లక్షల మందికి అందించినట్లు తెలిపారు. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ చాలా అద్భుతంగా ఉందని, వారు తయారు చేసిన పరికరాలు నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ క్రీడా మైదానం సరిపోవడం లేదని విద్యార్థులు తన దృష్టికి తెచ్చారని, క్రీడా మైదానం సమకూర్చే విషయం విద్యాశాఖ ఉన్నతాధికారులు పరిశీలించాలని అన్నారు. గ్రంథాలయంలో పిల్లల సంఖ్యకు సరిపడా పుస్తకాలు లేవని, తన వైపు నుంచి పూర్తి స్థాయి గ్రంథాలయం ఏర్పాటు చేసి పుస్తకాలు అందిస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. పిల్లల ఆలోచనలు మెరుగు పర్చటానికి లైబ్రరీ ఎంతో అవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు జనసేన నేతలు, కార్యకర్తలు చేయూత అందించాలని కోరారు. పాఠశాలలో పది కంప్యూటర్లు మాత్రమే ఉన్నాయని, తన వైపు నుంచి 25 కంప్యూటర్లు పంపిస్తానని స్పష్టం చేశారు. బాలికలకు ఆత్మరక్షణ విద్య చాలా ముఖ్యమన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పౌష్టికాహారం చాలా అవసరమని వివరించారు. చిన్నప్పుడు సోషల్ టీచర్ చెప్పిన అంశాలు తనన్ను ఇప్పుడు బలంగా నిలబెట్టాయన్నారు. విద్యార్థులను భవిష్యత్తు కోసం తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు.మన జీవితాలను మార్చిన శాస్త్రవేత్తలను గుర్తు పెట్టుకుని గౌరవించటం తన తల్లి నుంచి నేర్చుకున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి ఉంటుందని వ్యాఖ్యానించారు.

# సాయి ఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యత



హైదరాబాద్: సాయిఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యతని బిఆర్ఎస్ ఆరోపించింది. బిసి రిజర్వేషన్ల పేరుతో మోసం చేయడం వల్లనే అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడని విమర్శించింది. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణమైన మోసానికి సాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడవడాన్ని తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కులగణనను మొదలుకుని న్యాయస్థానాల్లో నిలబడని జీవోల దాకా కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి ఆడిన రాక్షస రాజకీయ క్రీడలో తమ్ముడు సాయి ఈశ్వర్ బలైపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. బీసీ బిడ్డ ఆత్మబలిదానానికి కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ఎన్నటికీ క్షమించదని తెలిపారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అధికార దాహానికి బలైన ప్రాణం ఇది అని పేర్కొన్నారు. సాయి ఈశ్వర్ ఆత్మకు శాంతి కూరాలని ఆ దేవుడిని హరీశ్‌రావు ప్రార్థించారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని సాయి ఈశ్వర్ ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తీన్మార్ మల్లన్నను కలవడానికి వెళ్లిన సాయిఈశ్వర్ గురువారం సాయంత్రం.. ఆయన ఆఫీసు ముందు పెట్రోల్ పోసుకుని నిప్పటించుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు ÷రిరజన్, పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న వారు మంటలను ఆర్పివేసి సాయిఈశ్వర్‌ను గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడే పరిస్థితి విషమించడంతో శుక్రవారం సాయిఈశ్వర్ ప్రాణాలు కోల్పోయాడు.

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

హైదరాబాద్: తమ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించే బాధ్యత తీసుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో అర్బన్ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇక్కడ జీ ప్లస్ త్రీ, జీ ప్లస్ ఫోర్ విధానంలో నిర్మిస్తాం. మధ్యతరగతి వర్గాలకూ మంజూరయ్యేలా చర్యలు చేపట్టాం. ప్రస్తుతం 3.82 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గగత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు.

# రెండవ విడత ఎన్నికల అధికారులకు శిక్షణ




**అందోలు,డిసెంబర్ 05, మన సాక్షి:**

ఈనెల 14న జరగనున్న రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేష్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణను ప్రిసైడింగ్ అధికారులు శిక్షణలో నేర్చుకున్న విధంగా సమర్ధవంతంగా నిర్వర్తించాలని ఆయన కోరారు.అధికారులు అందరూ ఎన్నికల పరిధిలో ఉన్నందున అందరూ కూడా ఎన్నికల నియమావాలికి అనుగుణంగా,నిష్పక్షపాతంగా ఎన్నికలు సజావుగా నిర్వహించేలా కృషి చేయాలని తెలియచేసారు. అందోల్ మండలంలో 111 మంది, పుల్కల్, చౌటకుర్, వట్పల్లి మండలాలకు సంబంధించి 127 మంది ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్ రాజమల్లు ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. శిక్షణ లో ఎన్నికల నిర్వహణకు సంబందించిన పలు అంశాలను వివరించగా,శిక్షణ లో పాల్గొన్న అధికారుల అనుమానలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమం లొ అందోల్ మండల విద్యాధికారి బండి కృష్ణ, ఎంపీవో రవీందర్ రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యం



**భీంగల్, డిసెంబర్ 05,మన సాక్షి:**

బడా భీంగల్ బీఆర్ఎస్ పార్టీ నుండి, గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పోటీ చేస్తున్నట్లు సర్పంచ్ అభ్యర్థి రాచకొండ విష్ణువర్ధిని శంకర్ గౌడ్ అన్నారు.నామినేషన్ వేస్తున్న సందర్భంగా మాట్లాడారు. తాను బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేస్తున్నానని, తాను సర్పంచ్ గా ఎన్నికైతే గ్రామాన్ని అభివృద్ధి దిశగా సుందరంగా తీర్చి దిద్దుతాను అని చెప్పారు. సర్పంచ్ అభ్యర్థి సొంత ఇంటినుండి నామినేషన్ వేయడానికి గ్రామంలో ఉన్న మహిళలు,యువకులు, అభిమానులు తనతో పెద్ద ఎత్తున పాల్గొన్నారని అన్నారు. మహిళలు, యువకులు అక్కలు అమ్మలు, మద్దత్తు ఇవ్వాలని విజయం సాధిస్తానని అన్నారు. ప్రతి ఒక్కరూ తనకు ఓటు వేసి గ్రామ అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు నాకు అవకాశం ఇవ్వాలని కోరారు.

# ఘంటసాల స్వరం దేవుడిచ్చిన వరం

**- ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**




**కూకట్ పల్లి. డిసెంబర్ 5. మన సాక్షి.**

తెలుగు నేల ఉన్నంత కాలం ప్రతి ఇంట ప్రతి వేదిక ప్రతి గుడిలో ఘంటసాల పాటలు మారుమ్రోగుతూనే వుంటాయని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. ఘంటసాల స్వరం దేవుడిచ్చిన వరం, ఘంటసాల పాటలు అజరామరం అని ఆయన కొనియాడారు. శుక్రవారం సీనియర్ పాత్రికేయులు బి. వెంకటేశ్వర్లు తల్లి బి. కృష్ణమ్మ స్మృత్యర్థం, ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి వేడుకలను కూకట్ పల్లి ప్రెకాస స్టూడియోలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ జ్యోతి ప్రకాశనం చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.సినీ నేపథ్య గాయకుడు, సినీ మ్యూజిషియన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవివర్మ మాట్లాడుతూ ఘంటసాల పాటలు ఎన్ని సార్లు విన్నా తనివి తీరదని, ఘంటసాల పాడిన పాటలు పాడుతూ ఎందరో గాయకులు ఉపాధి పొందుతున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎసిపి కదారు వెంకటరెడ్డి, ఎసిపి వేముల భాస్కర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, సాంఘిక సంక్షేమ శాఖ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, బిసి సంక్షేమ సంఘం నేత తేళ్ల హరికృష్ణ, తదితరులు పాల్గొని ఘంటసాలకు, బి.కృష్ణమ్మ కు నివాళులు అర్పించారు. జర్నలిస్ట్ వెంకటేశ్వర్లును అభినందించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న, ప్రెకాస నిర్వాహకులు సబిత మట్ల, ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో గాయకులు రవివర్మ, బి. వెంకటేశ్వర్లు, లాలయ్య, పి.శ్రీనివాసరావు, రాధికాశర్మ తదితర 20 మంది గాయకులతో ఎనిమిది గంటల పాటు జరిగిన ఘంటసాల పాటల విభావరి అలరించింది.

# భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం



**గోదావరిఖని టౌన్,డిసెంబర్ 05, మన సాక్షి:**

రామగుండం మండలంలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనముగా నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా మండల విద్యాధికారి జింక మల్లేశం, సబ్ రిజిస్టర్ తిరుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజిస్టర్ మాట్లాడుతు అంగవైకల్యాన్ని లోపంగా ఎప్పుడు చూడకూడదని తెలిపారు.వారిని ప్రోత్సహిస్తే అద్భుతమైన విజయాలు సాధిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ నిర్వహకులు ఎల్. శ్రీనివాస్, సి ఆర్ పి లు, సి సి ఓ, మెసెంజర్ లు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ఏకగ్రీవం..సర్పంచిగా బల్వంత్ రెడ్డి..!



**శంకర్పల్లి,డిసెంబర్ 05,మన సాక్షి:**

రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండల కొత్తపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా గ్రామ ప్రజల ఏకాభిప్రాయంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అక్నపురం బల్వంత్ రెడ్డి సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బల్వంత్ రెడ్డి పదవి లేకుండానే గ్రామ సేవలో ముందుండే నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు, దేవాలయాలకు విరాళాలు, పేదలకు అన్నదానాలు, అత్యవసర సమయాల్లో ముందుండి సేవలుఅతని మంచి పనులు గ్రామ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి బల్వంత్ రెడ్డి, బీఆర్ఎస్ నుండి ఒకరు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే విత్ డ్రా సమయంలో, బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభుచారి తన నామినేషన్ ను ఉపసంహరించుకోవడంతో బల్వంత్ రెడ్డి ఏకగ్రీవంగా నిలిచారు.

# గెలుపు,ఓటములను సమానంగా స్వీకరించాలి

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట టౌన్, డిసెంబర్ 05, మన సాక్షి :**

నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్లీ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా ముగిసింది. శుక్రవారం క్రీడా మైదానంలోఫైనల్ మ్యాచ్ మక్తల్, మరికల్ జట్లు ఫైనల్ మ్యాచ్ లో తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన మరికల్ జట్టు %–% 10 ఓవర్లలో 84/7 చేశారు.మక్తల్ జట్టు %–% 8.2 ఓవర్లలో 85 రన్స్ చేసి విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్లో విజయ సాధించిన మక్తల్ జట్టుకు క్యాష్ ప్రైజ్ తో పాటు కప్‌లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అందజేశారు. ప్రథమ బహుమతి విజేత జట్టుకు ?10,000/– సునందా హాస్పిటల్స్ డాక్టర్ ప్రసాద్ శెట్టి స్పాన్సర్ చేశారు.రన్నర్స్‌కు 5,000/– మరియు షీల్డ్ %–% కిడ్స్ హాస్పిటల్ డా. మధుసూదన్ రెడ్డి స్పాన్సర్ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ క్రీడలు మనిషిలో క్రమశిక్షణ, ఓర్పు, సహనం, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో గెలుపు%–%ఓటములు సహజమని, ముఖ్యంగా ఫలితాన్ని ఎలా స్వీకరిస్తామన్నదే ముఖ్యమని చెప్పారు. గెలుపు%–%ఓటములను సమానంగా అంగీకరించే స్పోర్ట్స్ మెన్‌షిప్ ప్రతి క్రీడాకారుడిలో అవసరమని పేర్కొన్నారు. అలాగే పోలీసు సిబ్బంది, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా శారీరక%–%మానసిక ఆరోగ్యం మెరుగుపడి,ఒత్తిడి తగ్గి,స్నేహభావం పెరుగుతుందని తెలిపారు. యువత క్రీడల వైపు దృష్టి సారించాలని, “ప్రతి యువకుడు యూనిఫాం లేని పోలీస్%ా%” అని గుర్తించుకోవాలని, సమాజ శ్రేయస్సు కొరకు యువత పాటుపడాలని సూచించారు.

భవిష్యత్తులో ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో ఈ క్రికెట్ టోర్నమెంట్ తప్పకుండా నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.విజయవంతంగా ఇట్టి క్రికెట్ పోటీలు నిర్వహించిన ఆర్గనైజర్స్ కు ఎస్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, డాక్టర్స్ ప్రసాద్ శెట్టి, మధుసూదన్ రెడ్డి, సీఐ లు శివశంకర్,రామ్ లాల్, రాజేందర్ రెడ్డి,సైదులు, ఎస్సైలు, పి ఈ టి. రమణ, వివిధ మండలంలోని క్రీడా కారులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం పనిచేసే వ్యక్తికి ఓటు వేద్దాం..!



**దమ్మపేట, డిసెంబర్ 05, మన సాక్షి:**

గ్రామ అభివృద్ధి కోసం పనిచేసే వ్యక్తిని చూసి ఓటు వేద్దాం, వాళ్లు ఎర చూపే డబ్బులు ఎల్లకాలం ఉండవు. గ్రామ సమస్యలపై పట్టు ఉన్న వ్యక్తికి గెలిపిద్దాం అంటున్నారు గ్రామాల్లో ప్రజలు. గతంలో పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చేసరికి పార్టీ గుర్తులు లేకపోవడంతో గతంలో ఉన్న వైరంను మరచి భాయ్ భాయ్ అనుకుంటూ సర్పంచ్‌గా అభ్యర్థిని పోటీలో నిలుపుతున్నారు. అధికార పార్టీ కాంగ్రెస్ కి జనసేన,సీపీఎం మద్దతు తెలుపుతున్నారు ఇటు ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్,టీడీపీ, సిపిఎం, ఇతర పార్టీలు కలిసి అక్కడక్కడ గ్రామ పంచాయతీల పోటీలో నిలపడంతో తమ పార్టీ తరపున అభ్యర్థులను బరిలో నిలుపుతూ కలిసొచ్చే వారితో ప్రయాణం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

గ్రామాల్లో ఓటర్ నాడిని కనిపెట్టడానికి నాయకుడు అష్ట కష్టాలు పడాల్సిన పరిస్థితి ఉంది. ఇప్పుడు ఓ మాట, తర్వాత ఒక మాట అంటూ నాయకత్వంపై కేడర్లో అసంతృప్తి ఉండటంతో ఓటర్లు సైతం మైండ్ గేమ్ ఆడుతున్నారు. అధికార పార్టీ ఎక్కువ సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకునేందుకు సన్నాహాలు చేస్తుంటే, ఇతర పార్టీలు సైతం పొత్తులతో చాప కింద నీరులా సర్పంచ్ స్థానాల గెలుపు కోసం ప్రయత్నాలు చేస్తుంది. ఆయా పార్టీలో అసంతృప్తితో ఉన్న నాయకత్వం ఇతర పార్టీల అభ్యర్థులు గెలుపు కోసం తెరచాటున నడుపుతున్నారనేది బహిరంగ చర్చ. ఏది ఏమైనప్పటికీ ఎలక్షన్ నాటికి ఓటర్ నాడీ ఏ విధంగా ఉంటుందో ఆయా పార్టీ నాయకుల్లో ఉత్కంఠ రేపుతుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పొత్తులు జిత్తులు ఏ విధంగా పనిచేస్తాయో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# పంట అవశేషాలు కాల్చకుండా నేలలో కలువ దున్నాలి



**ముదిగొండ, డిసెంబర్ 05,మన సాక్షి:**

మండల పరిధిలోని బాణాపురం గ్రామంలో నేడు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయచంద్ర రైతులకు పంట అవశేషాల నిర్వహణపై అవగాహన కల్పించడం జరిగింది. వరి, పత్తి పంటల కోత అనంతరం మిగిలే అవశేషాలను కాల్చడం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు పర్యావరణానికి కూడా తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని తెలిపారు. అవశేషాలను నేలలో కలియదున్నడం ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు.అవశేషాలు కాల్చడం వల్ల పంటలకు మేలు చేసే క్రిమికీటకాలు నశించడం, భూమిలో సారం తగ్గిపోవడం, వాయు కాలుష్యం పెరగడం వంటి అనేక నష్టాలు చోటుచేసుకుంటాయని హెచ్చరించారు. గ్రామాల్లో చాలా సందర్భాల్లో అవశేషాల కాల్చివేత కారణంగా భారీ అగ్నిప్రమాదాలు సంభవించి విలువైన ఆస్తులు, మూగజీవాలు నష్టపోయిన ఉదాహరణలు ఉన్నాయని తెలియజేశారు. అలాగే ఎక్కువ వేడి తగలడంతో భూమి నత్రజని, భాస్వరం వంటి అవసరమైన పోషకాలను కోల్పోతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ నాగుల్ మీరా, రైతులు గుండు రామారావు, లక్ష్మీకాంత్, మొక్క నరసింహారావు,కాసయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు..

# బీసీ రిజర్వేషన్ల పేరిట మోసం

**మేడ్చల్,డిసెంబర్ 05,మన సాక్షి:**



బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ చేసిన దారుణమైన మోసానికి శ్రీసాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని మండలం బీసీ జేఏసీ చైర్మన్ కొండ యాదగిరి గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ కార్యదర్శి ఈడుగురాల సురేష్ గౌడ్ ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడవడాన్ని తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారు అని విమర్శించారు.ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యే.

సీఎం రేవంత్ తో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలి.కులగణనను మొదలుకుని న్యాయస్థానాల్లో నిలబడని జీవోల దాకా కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్ కు సమాధి కట్టింది. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాకాల శ్రీకాంత్, మడిగే ప్రవీణ్ లు పాల్గొన్నారు.



# నా సర్పంచ్ నామినేషన్ తిరస్కరణ అక్రమం

**- నన్ను పోటీలో కొనసాగించాలి**

**నారాయణపేట టౌన్, డిసెంబర్ 05, మన సాక్షి:**

తన నామినేషన్ తిరస్కరణ అక్రమమని తనను పోటీలో కొనసాగించాలని అక్రమంగా తన నామినేషన్ తిరస్కరించిన ఎన్నికల అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం నారాయణపేట మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన సరిత జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. న్యాయవాదులు రఘువీర్ యాదవ్, నందు నామాజి తో కలిసి కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. లింగంపల్లి పంచాయితీ సర్పంచ్ పదవికి భాగ్య, సరిత మిము ఇద్దరం నామినేషన్ దాఖలు చేశామని పరిశీలనలో నామినేషన్లు సరిగానే ఉన్నాయని ఫాం 6 ను నోటీసు బోర్డుపై ఎన్నికల అధికారి హన్మంతు నాయక్ ప్రకటించారని పేర్కొన్నారు.కానీ 4 తేదీన సాయంత్రం సమయం ముగిశాక 5.30గంటలకు నీ నామినేషన్ తిరస్కరించామని సమాచారం ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని అన్నారు.కనీసం ఆపిల్ చేసే అవకాశం ఇవ్వకుండా రిటర్నింగ్ అధికారి హన్మంతు నాయక్ పోటీకి దూరం చేయాలనీ చూస్తున్నారని తెలిపారు.హన్మంతు నాయక్ పై చర్యలు తీసుకోవాలని తనను ఎన్నికల్లో కొనసాగే అవకాశం ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు.

# ముఖ్యమంత్రి పర్యటన..పటిష్ఠ భద్రత..!

### భద్రత ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ

### ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా ప్రత్యేక స్థలాలు ఏర్పాటు



**నల్లగొండ, డిసెంబర్ 05, మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవరకొండ పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్, సభా ప్రాంగణం,విఐపి పార్కింగ్, పబ్లిక్ పార్కింగ్ లను పరిశీలించి ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు.సీఎం పర్యటనలో భాగంగా బందోబస్తుగా ఒక ఎస్పీలు, ఇద్దరు అడిషనల్ ఎస్పీలు,10 మంది డీఎస్పీలు, 36 మంది సిఐలు,115 మంది యస్.ఐతో కలిపి మొత్తం 1250 మందితో పటిష్ట బందోబస్తు, భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.సభకు ఎలాంటి వాంఛనీయ సంఘటన జరగకుండా హెలిపాడ్ నుండి కాన్వాయ్ లో పబ్లిక్ మీటింగ్ కి వచ్చే వరకు బందోబస్తును రోడ్ ఓపెనింగ్ పార్టీలు, రోఫ్ పార్టీలు, పెట్రోలింగ్ టీములు, ట్రాఫిక్ డైవర్షన్, పికేటింగ్, రూఫ్ టఫ్ సెంట్రి లు, బాంబ్ స్క్వాడ్ %డ% డాగ్ స్క్వాడ్ టీములు, క్విక్ రెస్పాన్స్ టీములు, పార్కింగ్ బందోబస్తును ఏర్పాటు చేసి సెక్టార్లుగా విభజించి,ఆయా సెక్టార్లకు డీఎస్పీలను ఇన్‌చార్జీలుగా నియమించడం జరిగిందన్నారు. పబ్లిక్ మీటింగ్ కి వచ్చే ప్రజలకు వి.ఐ.పి లకు ప్రత్యేకంగా ఏడు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ప్రవేశ మార్గాలు అనుగుణంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అనంతరం బందోబస్తుకు వచ్చిన సిబ్బందికి పోలీస్ అధికారులకు బందోబస్తు గురించి పలు చూచనలు తెలిపుతూ సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని,సభ పూర్తి అయ్యేవరకు పటిష్ఠ భద్రత కల్పించాలని ఆదేశించారు.

## నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి




**నారాయణపేట టౌన్, డిసెంబర్ 05 మనసాక్షి :-**

పార్టీ గుర్తులు లేని పంచాయితీ ఎన్నికల్లోనూ అధికారపార్టీ నాయకులు అధికారులపై వత్తిడి చేసి ఏకగ్రీవం చేసుకుంటున్నారని ఇదెక్కడి ప్రజాస్వామ్యం అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామా జీ ప్రశ్నించారు.శుక్రవారం ఆయన నారాయణపేట ప్రెస్ క్లబ్ లో జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,కేంద్ర ప్రభుత్వ మాజీ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ, పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సాక్షాతూ సిఎం సొంత జిల్లాలో అధికార పార్టీ నాయకులు అధికారులపై వత్తిడి తెచ్చి సక్రమంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించి ఏకగ్రీవం చేసుకుంటున్నారని ఆరోపించారు.నారాయణపేట మండలం లింగంపల్లి లో సర్పంచ్ పదవికి సరిత, భాగ్య ఇద్దరు నామినేషన్లు దాఖలు చేశారనీ తెలిపారు. అయితే నామినేషన్ల పరిశీలన అనంతరం ఇద్దరి నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని నోటీసు బోర్డుపై ఫాం బి6 అతికించారని తెలిపారు. ఆతరువాత 4వ తేదీ సాయంత్రం 5గంటల 27 నిమిషాలకి ఒక అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు అయిందని చెప్పడం ఎన్నికల నిబంధన ఉల్లంఘన కిందకు వస్తుందన్నారు. ఆపిల్ చేసే అవకాశం ఇవ్వకుండా రిటర్నింగ్ అధికారి హన్మంతు నాయక్ సరిత పేరును తొలగిస్తూ ఒక్కరి నామినేషన్ ఆమోదించారని అన్నారు.అలాగే పేరపల్లలో 2వ వార్డు లో ను అధికారులు అదే పని చేశారని అన్నారు.దీంతో అధికారులపై అధికార పార్టీ నాయకుల వత్తిడి స్పష్టంగా కనిపిస్తుంది అని అన్నారు.ఎన్నికలపై ప్రజలపై విశ్వాసం లేనప్పుడు ఎన్నికలు ఎందుకు నిర్వహిస్తారని ఏకపక్షంగా సర్పంచులు వార్డు సభ్యులను ప్రకటించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని అధికార కాంగ్రెస్ పార్టీ కి మొదటి నుంచి అలవాటేనని విమర్శించారు.కానీ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు సజావుగా జరగాలని అన్నారు.అభ్యర్థుల నామినేషన్ అక్రమంగా తిరస్కరించిన అధికారుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని వారిని పోటీలో కొనసాగించాలని డిమాండ్ చేశారు.వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని లేకపోతే హై కోర్టును ఆశ్రయిస్తామని అన్నారు.

## పర్వేద సర్పంచ్ గా సురేందర్ గౌడ్ ఏకగ్రీవం



**శంకర్‌పల్లి,డిసెంబర్ 05,మన సాక్షి:**

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం పర్వేద గ్రామపంచాయతీ సర్పంచిగా ఎన్కతల సురేందర్ గౌడ్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామస్థులంతా ఏకతాటిపైకి వచ్చి ఆయనను ఎన్నుకోవడం నాయకత్వ లక్షణాలకు నిదర్శనమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సురేందర్ గౌడ్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఈ ఏకగ్రీవ విజయాన్ని గ్రామస్థులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. తాజా మాజీ సర్పంచ్ అనిత.. సురేందర్ గౌడ్ సతీమణి అవ్వడం విశేషం.

## క్రీడల వల్ల మానసిక ధైర్యం కలుగుతుంది



### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ, డిసెంబర్ 5,మన సాక్షి**

క్రీడల వల్ల వ్యక్తిత్వ వికాసం తో పాటు,శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని కేంద్రీయ విద్యాలయం లో 15 వ వార్షికోత్సవ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు.క్రీడల ద్వారా సహజసిద్ధంగా విలువలు, జట్టు భావన, పట్టుదల, కృషి సమయపాలన విద్యార్థి భవిష్యత్తునుతీర్చిదిద్దుతాయని అన్నారు.విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే సమగ్ర వికాసంసాధ్యమవుతుందన్నరు.ఓటమి, విజయాలను సమానంగా స్వీకరించే సంస్కారాన్ని క్రీడలు నేర్పుతాయని, అందుకే ప్రతి విద్యార్థి కనీసం ఒక క్రీడను అభ్యసించే అలవాటు చేసుకోవాలన్నారు.కేంద్రీయ విద్యాలయ పాఠశాలలో చదువుకోవడం చాలా అదృష్టమని, బాగా చదువుకొని అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలవాలని కోరారు.అంతకుముందు మార్చ్ ఫాస్ట్, రన్నింగ్, వాలీబాల్ క్రీడలలో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ జి. శ్రీనివాసులు, యువజన క్రీడల అధికారి అక్బర్ అలీ, పిఈ టీ ఉత్కర్ష తదితరులు

## ఈశ్వర చారి కుటుంబానికి కోటి పరిహారం అందించాలి

**మిర్యాలగూడ, డిసెంబర్ 05, మన సాక్షి:**



రిజర్వేషన్ల విషయంలో బీసీలకు అన్యాయం జరిగిందంటూ హైదరాబాదులో పెట్రోల్ పోసుకొని సాయి ఈశ్వర చారి ఆత్మబలిదానం చేసుకోవడం చాలా బాధాకరమైన సంఘటన అని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు.సాయి ఈశ్వర చారి చిత్రపటానికి అమరవీరుల స్థూపం వద్ద బీసీ ఐకాస ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీలు హక్కుల కోసం ఉద్యమించాలి కానీ మనస్తాపం చెంది ఈ విధంగా ఆత్మహత్యలకు పాల్పడడం సరికాదన్నారు.యువత సమాజానికి ఎంతో అవసరమన్నారు.సాయి ఈశ్వర చారి మృతికి బిజెపి కాంగ్రెస్ పార్టీలే బాధ్యత వహించాలి. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేయాలి.ముమ్మాటికీ ఇది కాంగ్రెస్ బిజెపిలు చేసిన హత్యే. కాంగ్రెస్ బిజెపి పార్టీలో ఉన్న బీసీ నాయకులు ఎమ్మెల్యే , ఎంపీలు మీ పదవులకు రాజీనామా చేయాలి. సాయి ఈశ్వర చారి కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సాయం చేయాలి. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య, బంటు కవిత,దోనేటి అశోక్,చిత్రం ఉమ, ఈశ్వర చారి,రమేష్, ప్రభంజన్,మధు,నరేష్,రాంబాబు శ్రీనివాస్,లక్ష్మణ్,హరీష్,శివ,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డిపల్లిలో సర్పంచ్ ఏకగ్రీవం

**- సన్మానించిన ఎంపీ డీకే అరుణ**

**ఊర్కొండ, డిసెంబర్ 05,మన సాక్షి**



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం రామ్ రెడ్డి పల్లి గ్రామంలో ఏకగ్రీవంగా సర్పంంచ్ ని ఎన్నుకున్న సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ బీజేపీ రాష్ట్ర నాయకులు ముచర్ల జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో రామ్ రెడ్డి పల్లి సర్పంచ్ ఓర్సు అలివేలు ఆంజనేయులు ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.రామ్ రెడ్డి పల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపాలని మీకు ఎల్లప్పుడూ నా సహకారం ఉంటుంది అని ఎంపీ హామీ ఇవ్వడం జరిగింది.

## శిల్పారెడ్డిని పరామర్శించిన నాచారం బిజెపి నాయకులు

**నాచారం,డిసెంబర్ 05,మన సాక్షి:**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో శిల్పా రెడ్డి కాలి బొటన వ్రేలు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ నేపథ్యంలో నాచారం బీజేపీ నాయకులు శిల్పారెడ్డిని కలిసి వారి నివాసం లో పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు నవీన్, మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, ప్రకాష్ డివిజన్ బీజేపీ నాయకులు,పాదం వెంకటేష్, ఉదయకిరణ్ రెడ్డి, ఆనంద్ గుప్తా, నవీన్ గౌడ్, నవీన్ రెడ్డి, బాలు, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు

# స్వామియే శరణమయ్యప్ప

**మేడ్చల్ మల్కాజిగిరి డిసెంబర్ 5 మన సాక్షి**



గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని దయానంద్ నగర్ లో ఎస్.వి.ఆర్ క్యాటరింగ్ నిర్వాహకులు వెంకటేష్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో శుక్రవారం అయ్యప్ప మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ హాజరై స్వామి వారిని దర్శించుకుని అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ తో పాటు అయ్యప్ప భక్తులు భజన బృందం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయి సన్నిధిలో ఎన్నికల పర్యవేక్షణ అధికారులు

**చింతపల్లి. డిసెంబర్ 5మన సాక్షి..**



ప్రశాంతతకు నిలయంగా నెలకొని ఉన్న చింతపల్లి సాయిబాబా మందిరం మరో షిరిడి దేవాలయంగా ఈ ప్రాంతంలో కొలువుతీరి ఉండడం చెప్పుకోదగ్గ విషయమని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల పర్యవేక్షణ అధికారి లక్ష్మి ఐఏఎస్ పేర్కొన్నారు. శుక్రవారం చింతపల్లి మండల లో స్థానిక సంస్థల గత ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా భాగంగా ఆయా క్లస్టర్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక సాయిబాబా మందిరానికి వెళ్లి సాయి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు రాష్ట్ర ఎన్నికల అధికారి లక్ష్మి ఐఏఎస్ ను దేవాలయానికి సాధరంగా ఆహ్వానించి వేద పండితులచే వేదమంత్రాలతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేసి సన్మానించి సాయిబాబా ( ఫోటో)ప్రతిమను అందజేశారు. అనంతరం ఆమె గోశాలను సందర్శించి గోవులను పూజించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట ఆర్డిఓ రమణారెడ్డి, తాసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో సుజాత ఎఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, ఆలయ కమిటీ చైర్మన్మంచి కంటికి ధనంజయ,కోశాధికారి ఊరే కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కొ మిరి శెట్టి వెంకటయ్య, తడక మల్ల శ్రీనివాస్, కుంభం పుల్లారెడ్డి, వేద పండితులుతదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## త్రివిధ దళాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి.




**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ,డిసెంబర్ 5,మన సాక్షి**

దేశ రక్షణకు ప్రాణాలను ఫణంగా పెట్టి అహర్నిశలు కృషి చేస్తున్న త్రివిధ దళాలకు ప్రతి ఒక్కరు సహకరించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

ఈనెల 7న నిర్వహించనున్న సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆమె త్రివిధ దళాలకు బాసటగా డొనేషన్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్రివిధ దళాలు ఎల్లా వేళలా దేశాన్ని సంరక్షిస్తున్నందునే అందరూ ప్రశాంతంగా బ్రతుకగలుగుతున్నామని, అలాంటి సైనికలకు సహకారం అందిండంలో ప్రతి ఒక్కరు బాసటగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. త్రివిధ దళాల సైనికులకు బాసటగా నిలిచేందుకు ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవం గా నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.జిల్లా సైనిక సంక్షేమ అధికారి టి .వనజ, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మాజీ సైనికుల సంక్షేమ అసోసియేషన్ అధ్యక్షులు కే. భాస్కర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ రాజు, సభ్యులు శ్రీనయ్య ,రాములు తదితరులు ఉన్నారు . ముందుగా ఎన్ సి సి క్యాడేట్లు, స్కాట్ గైడ్స్ క్యాడెట్లు జిల్లా కలెక్టర్ కు డ్రమ్స్ తో స్వాగతం పలికారు.అనంతరం జిల్లా కలెక్టర్ కు సాయుద దళాల దినోత్సవ సూచికగా బ్యాడ్జిని అలంకరించగా, జిల్లా కలెక్టర్ సాయిదలాల సహకారార్థం నిధులను డొనేట్ చేశారు.

## కృత్రిమ మేధస్సుతో అనేక విప్లవాలు..!




**నల్లగొండ, డిసెంబర్ 05, మన సాక్షి:**

కృత్రిమ మేధస్సుతో రానున్న రోజుల్లో అనేక విప్లవాలు సృష్టించవచ్చని చెన్నై,ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాథమేటికల్ సైన్సెస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రకాష్ సాయి వాసన్ అన్నారు.శుక్రవారం నాగార్జున ప్రభుత్వ కళాశాలలో భౌతిక శాస్తం, కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో " కృత్రిమ మేధస్సు,మెషిన్ లెర్నింగ్ యొక్క శక్తి ఆవిష్కరణ భవిష్యత్ తరాల విప్లవాలు" అనే అంశం పైన జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సాయి ప్రకాష్ వాసన్ కీలకోపాన్యాసం చేస్తూ నేటి వేగవంతమైన ప్రపంచంలో, కృత్రిమ మేధస్సు మెషిన్ లెర్నింగ్ సాంకేతికతలు కేవలం పరిశోధనాంశాలుగా మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు కొత్త అవకాశాల తలుపులు తెరుస్తున్న విప్లవాలుగా మారుతున్నాయని అన్నారు. ఈ అత్యాధునిక సాంకేతికతల పూర్తి సామర్థ్యాన్ని వెలికితీయడం ద్వారా, మనం విద్య, వైద్యం, పరిశ్రమలు, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాలలో అపూర్వమైన, సుస్థిరమైన పురోగతిని సాధించవచ్చునని తెలిపారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం కంప్యూటర్ ప్రొఫెసర్లు రెడమళ్ళ రేఖ, డా. సుధారాణి, డా. ఎం. జయంతి, డా. డి. సంధ్యారాణి, డా. కె. హరీష్ మాట్లాడుతూ ఏఐ సహాయంతో ప్రతి విద్యార్థి యొక్క అభ్యాస వేగానికి,అవసరాలకు అనుగుణంగా విద్యా విధానాలను రూపొందించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, సదస్సు కన్వీనర్ డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, కో కన్వీనర్ ఎస్పీ వెంకట రమణ, వైస్ ప్రిన్సిపాల్స్ డా రవి కుమార్, డా. అంతటి శ్రీనివాస్, అధ్యాపకులు డా. మునిస్వామి, నాగరాజు, వెంకట రెడ్డి, అనిల్ కుమార్, కిరణ్, నగేష్, రమ, సంధ్యారాణి, తులసి, పుష్ప రాణి, పద్మావతి, శశికళ, గోపి, మధుకర్, కనకయ్య, వెంకటేశం, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ల జారీ,వినియోగం పై శిక్షణ

**నారాయణపేట టౌన్,డిసెంబర్ 05, మన సాక్షి :**



నారాయణ పేట జిల్లాలో రెండో విడత ఎన్నికలు జరిగే నారాయణ పేట,దామరగిద్ద, ధన్వాడ, మరికల్ మండలాలలోని గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ, ఏకగ్రీవ ఎన్నికల ఫలితాలు, పోస్టల్ బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్ జారీ, వినియోగం పై శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు, స్టేజ్-1 స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు, జోనల్ అధికారులతో శిక్షణ నిర్వహించారు. శిక్షణ సందర్భంగా స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న పొరపాటు కూడా తీవ్రమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉన్నందున, నామినేషన్ల ఉపసంహరణ, ఏకగ్రీవ ఎన్నికల ఫలితాల వెల్లడి, బ్యాలెట్ పేపర్ల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్ల జారీ, వినియోగం అత్యంత శ్రద్ధతో, పారదర్శకంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. రెండో విడత ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను శనివారం మధ్యాహ్నం 3 గంటల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే సింగిల్ నామినేషన్ దాఖలైన వార్డుల, గ్రామ పంచాయతీల ఫలితాలను జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎన్ వో సీ ఇచ్చిన తర్వాత ప్రకటించాలని, అలాగే నామినేషన్లు ఉప సంహరణ తర్వాత కూడా ఒకే సర్పంచి అభ్యర్థి బరిలో ఉంటే నామినేషన్లు ఉపసంహరించుకున్న అభ్యర్థులు ఎలాంటి అంగ,ధన బలం ప్రలోభాలు తమపై లేవని ఆయా అభ్యర్థులతో డిక్లరేషన్ తీసుకుని ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి ఏకగ్రీవం చేయాలని, అందుకు కూడా నోడల్, కమిటి మెంబర్లు, జిల్లా ఎన్నికల అధికారి అనుమతి ఇచ్చిన తర్వాతే ప్రకటించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ల ఉపసంహరణ తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా, గుర్తుల కేటాయింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేసి తహశీల్దార్ల కు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ప్రత్యక్షంగా ఓటు వేయలేని వారి ఓటు హక్కును రక్షించే ఈ కీలక ప్రక్రియను ఎటువంటి పొరపాట్లు చేయకుండా నిర్వహించడం ప్రతి అధికారికి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. బరిలో నిలిచిన అభ్యర్థుల కు గుర్తుల కేటాయింపులో తెలుగు అక్షర మాల (ఆల్ఫాబెటికల్)ను ఆధారంగా కేటాయించాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి చిన్న పొరపాటు కూడా జరగకుండా అధికారులు నిషితంగా పర్యవేక్షణ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు విజయ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, తహసీల్దార్లు,స్టేజ్ 1,2 రిటర్నింగ్ అధికారులు, ఇతర ఎలక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలి

- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



**రుద్రూర్,డిసెంబర్ 05,మన సాక్షి :**

రుద్రూర్ మండలలో సులేమాన్ నగర్ గ్రామాన్ని అభివృద్ధి చేసే వారికి ఓటు వేసి గెలిపించాలని బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్థానిక ఎన్నికల్లో భాగంగా రుద్రూర్ మండలం లో సులేమాన్ నగర్ గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించి, గ్రామాన్ని అభివృద్ధి చేసే వారికి ఓటు వేసి గెలిపించాలని ఆయన స్పష్టం చేశారు. ఓటు హక్కు అనేది ప్రతి మానవునికి ఆయుధం లాంటిదని అన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ షేక్ ఖాదర్ సతీమణి ఆఫ్రిన్ బేగం సర్పంచ్ బరిలో నిలిచారని, ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, మాజీ జెడ్పిటిసి నారోజీ గంగారాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట సంగయ్య, గ్రామ మాజీ సర్పంచ్ షేక్ ఖాదర్, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 106 మొబైల్ ఫోన్లు రికవరీ బాధితులకు అందజేత.

**నారాయణపేట టౌన్, డిసెంబర్ 05 మనసాక్షి :-**




నారాయణపేట జిల్లా వ్యాప్తంగా మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు గత మూడు నెలల్లో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన 106 మొబైల్ ఫోన్లను శుక్రవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఎస్పీ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్లో బాధితులకు తిరిగి అందజేశారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్ల మొత్తం విలువ సుమారు 16 లక్షల రూపాయలు ఉంటుందని ఎస్పీ తెలిపారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ
మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లోగానీ, దగ్గరలోని పోలీస్ స్టేషన్ లోగానీ వెంటనే ఫిర్యాదు చేయాలి అని తెలిపారు. మొబైల్ దొంగతనం చేసిన వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. చాలా వరకు దొంగతనమైన మొబైల్ ఫోన్లు నేర కార్యకలాపాలకు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పదంగా పాత/సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనరాదు అని తెలిపారు. దొంగతనానికి గురైన సెల్ఫోన్లు పట్టుకునే బాధ్యత పోలీసులది అని వాటిని తప్పనిసరిగా పట్టుకోవడం జరుగుతుందని, నేరస్తులను గుర్తించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు.
జిల్లాలోని ఐటి కోర్ పోలీసులు ఆధునాతన టెక్నాలజీ సాయంతో మొబైల్ ఫోన్ల ట్రేస్ చేసి మొత్తం 106 ఫోన్లు రికవర్ చేయడంలో కీలక పాత్ర పోషించారు. వారి కృషిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డిఎస్పిలు ఎన్. లింగయ్య, మహేష్, సిఐలు శివశంకర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, సైదులు, ఐటి కోర్ ఎస్ఐ సురేష్, ఇతర ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మొబైల్ స్వీకరించిన బాధితులు పాల్గొన్నారు.

# స్కార్లెస్ థైరాయిడ్ శస్త్రచికిత్స విజయవంతం

**మేడ్చల్,జిల్లా డిసెంబర్ 05,మన సాక్షి:**



తూర్పు హైదరాబాద్ ఈసీఐఎల్ క్రాస్ రోడ్ లోని లైఫ్‌లైన్ తులసి ఆసుపత్రి వైద్య బృందం అరుదైన ట్రాన్స్‌ఓరల్ ఎండోస్కోపిక్ థైరాయిడెక్టమీ, వెస్టిబ్యులర్ అప్రోచ్ (టిఓఈటివిఏ) శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. థైరాయిడ్ నాడ్యుల్ సమస్యతో ఆసుపత్రికి వచ్చిన 60 ఏళ్ల వ్యక్తిపై ఈ స్కార్లెస్, మినిమల్ ఇన్వేసివ్ శస్త్రచికిత్స చేయడంతో రోగి ఆరోగ్యంగా కోలుకుంటున్నట్లు ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కూడా కొద్ది కేంద్రాల్లో మాత్రమే అందుబాటులో ఉన్న ఈ శస్త్రచికిత్సకు అత్యున్నత శస్త్ర నైపుణ్యం, ప్రత్యేక పరికరాలు, బలమైన క్రిటికల్‌కేర్ అవసరమని తెలిపారు. తూర్పు హైదరాబాద్‌లో టిఓఈటివిఏ నిర్వహించగల సామర్థ్యం ఉన్న ఏకైక ఆసుపత్రి లైఫ్‌లైన్ తులసి ఆసుపత్రేనని పేర్కొన్నారు. శస్త్రచికిత్స అనంతరం రోగికి ఎలాంటి సమస్యలు లేకుండా త్వరితంగా కోలుకుంటుండటం ఆసుపత్రి ఆధునిక వైద్యసేవలకు నిదర్శనమని వైద్య బృందం పేర్కొంది. ఈ శస్త్రచికిత్సలో డా. జె.ఎస్.రాజ్‌కుమార్ చైర్మన్, చీఫ్ సర్జన్, డా.కల్నల్, కె.ఆర్.రావు, డా. కరుణాకర్, డా. ప్రఫుల్, డా భార్గవ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూర్ సర్పంచ్ అభ్యర్థిగా మల్లయ్య నామినేషన్

**ఆర్మూర్,డిసెంబర్ 05,మన సాక్షి:**



ఆలూర్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఓబీసీ మండల అధ్యక్షుడు నాడిశరం మల్లయ్య శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ అభ్యర్థి నాడిశెరం మల్లయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం కండేరాయుడు మల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లయ్య ను బలపరిచిన సుభాష్, బిజెపి పార్టీ ఎంపీ ధర్మపురి అరవింద్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆశీస్సులతో మా ఆలూరు గ్రామాన్ని అన్ని విధాలుగా అన్ని రంగాలలో అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపెడతానని జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడానికి ఒక్క అవకాశాన్ని నాకు ఇవ్వాలని మల్లయ్య కోరారు. అనంతరం బిజెపి పార్టీ నాయకులతో, గ్రామస్థులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు.

# సైనిక అమరవీరుల కుటుంబాల కోసం చేతులు కలపాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, డిసెంబర్ 05,మన సాక్షి:**



మన దేశం నేడు శాంతి, భద్రతలతో ముందుకు సాగుతున్నదంటే, అది సైనికుల త్యాగం వల్లే సాధ్యమవుతుందని, సైనిక అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడం మనందరి నైతిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం సేకరించే సాయుధ దళాల పతాక దినోత్సవం నిధికి శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, జిల్లా కలెక్టర్, దేశభక్తి చిహ్నమైన రిబ్బన్ ఫ్లాగ్ ను స్వీకరించి తన వంతు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,దేశ సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తూ ప్రాణత్యాగం చేస్తున్న సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం నిర్వహించే ఫ్లాగ్ డే ఫండ్ సేకరణ కు స్వచ్ఛందంగా ప్రజలు సహకరించాలని అన్నారు. సైనికులు దేశం కోసం ప్రాణాలను అర్పించినప్పుడు,వారి కుటుంబాలు కష్టాల్లో పడకుండా చూడటం ప్రతి పౌరుడి కర్తవ్యమూ కావాలన్నారు. మనం ఇచ్చే చిన్న సహాయం ఒక సైనికుని కుటుంబానికి ఆశగా మారుతుందని, సామర్థ్యాన్ని బట్టి ఎంతైనా ఈ నిధికి అందించాలని కోరారు. సాయుధ దళాల పతాక దినోత్సవం నిధి పూర్తిగా అమరవీరుల కుటుంబాలు, విధి నిర్వహణలో గాయపడ్డ జవాన్లు, వికలాంగులైన రిటైర్డ్ సైనికులు, వృద్ధ సైనికుల సంక్షేమ కార్యక్రమాలకు పారదర్శకంగా వినియోగించబడతాయని తెలిపారు. విద్యా, వైద్య సహాయం, పింఛన్లు, పునరావాస చర్యలు మొదలైన కార్యక్రమాల్లో ఈ నిధులు కీలక పాత్ర పోషిస్తాయి అని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, వ్యాపారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, సాధారణ ప్రజలు ఫ్లాగ్ డే ఫండ్ కార్యక్రమానికి విస్తృతంగా సహకరించాలని, కోరారు. గ్రామ, మండల స్థాయిలో కూడా అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అమరవీరుల కుటుంబాల కోసం అందించే సహాయం ఎప్పటికీ మరువలేని సేవ అని, ఇది మనం అందించే వారి త్యాగానికి కృతజ్ఞతఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి యం. చంద్రశేఖర్, ఇసిహెచ్ఎస్ ఓఐసి వింగ్ కమాండర్ సురేంద్ర, ఎస్. అనూష, కళావాసు, వీరబాబు, సాయికుమార్ మాజీ సైనిక సంక్షేమ సంఘ అధ్యక్షులు సుభాని, కృష్ణమూర్తి, మాజీ సైనికులు గోపాల రావు, ఎస్ యం అరుణ్, హనుమంత రావు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పోరులో ఎల్ఈడి స్క్రీన్ తో ప్రచారం

**వెల్దండ,డిసెంబర్ 05,మన సాక్షి:**



వెల్దండ గ్రామపంచాయతీ తొలి విడత స్థానిక పోరులో భాగంగా ప్రధాన పార్టీల మద్దతుతో బరిలో నిలిచిన అభ్యర్థులు వినూత్న ప్రచారాలకు శ్రీకారం చుట్టారు. మండలంలోని ఇంటి గ్రామాల్లో గుర్తులను ఏకంగా చేత పెట్టి ఇంటింటికి తిరుగుతూ ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. వెల్దండ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో నిలిచిన మట్ట యాదమ్మ తన భర్త మట్టా వెంకటే గౌడ్ గత కొంతకాలంగా చేపట్టిన అభివృద్ధి పనులు, చేసిన సహాయాలకు సంబంధించిన ఫోటోలు, పత్రికల క్లిప్పింగ్లు, చేపట్టిన పనులను పాటల రూపంలో వివరిస్తూ ప్రత్యేకంగా తయారుచేసిన వాహనంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రదర్శిస్తూ ప్రచారం నిర్వహించారు.

# దోమకొండ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధికి కృషి చేస్తా..!

**దోమకొండ,డిసెంబర్ 05,మన సాక్షి:**




దోమకొండ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని , సర్పంచ్ అభ్యర్థి ఐరేని నర్సయ్య అన్నారు. దోమకొండ మండల కేంద్రంలోని చాముండేశ్వరి దేవి ఆలయం వద్ద, శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఐరేని నర్సయ్య మాట్లాడుతూ....దోమకొండ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. గతంలో నేను గ్రామ సర్పంచిగా పనిచేసిన కాలంలో, గ్రామంలో అనేక పలు అభివృద్ధి పనులు చేపట్టామని, ప్రజల శ్రేయస్సు కోసం ఊర పండగను నిర్వహించామని, భక్తుల కోసం ప్రజల కోసం, అయ్యప్ప దేవాలయం నిర్మాణం కోసం 2000 గజాల స్థలాన్ని, పాలకేంద్రం నిర్మాణం కోసం స్థలాన్ని గ్రామపంచాయతీ పాలకవర్గము ఆధ్వర్యంలో అందించి నిర్మాణాలు చేపట్టించామని తెలిపారు. దోమకొండ గ్రామంలోని ప్రజల మధ్య నుండి డ్రైనేజీ మురికి కాలువతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ,సర్పంచిగా గెలుపొందిన వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టి దాని పైనుండి ప్రజల కోసం వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని, అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు కృషి చేస్తానన్నారు. బీడీ కార్మికులకు ప్రస్తుతమున్న వేల రూపాయల పింఛన్లు 4000 రూపాయలు, నూతన పింఛన్ దారులకు అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు, నాకు ప్రత్యర్థి అయిన సర్పంచ్ అభ్యర్థి ప్రస్తుతం దోమకొండ సొసైటీ లో సింగిల్ విండో డైరెక్టర్ గా పనిచేస్తున్నారు, కానీ సొసైటీ పాలకవర్గం ఏర్పడి నాలుగు సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు రైతుల సమస్యల ప్రతి సంవత్సరం సొసైటీ మహాసభ సమావేశం ఎందుకు నిర్వహించడం లేదన్నారు. రైతుల సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని , మహాసభ సమావేశంపై రైతుల సమస్యలపై జిల్లా స్థాయి కలెక్టర్, డిసిఒ అధికారులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని ఆరోపించారు. సింగిల్ విండో సొసైటీ లో అనేక అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మీకు ప్రస్తుతం ఓటు
వాడికి నైతిక హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# శివంపేట కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా గణేష్ నామినేషన్



**శివంపేట,డిసెంబర్ 05,మన సాక్షి:**

మెదక్ జిల్లా మండల కేంద్రమైన శివంపేటలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి వారాల గణేష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో ర్యాలీగా తరలివచ్చి శివంపేట కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి వారాల గణేష్ నామినేషన్ వేశారు వారి మధ్యదారులు అనుచరులతో నాయకులు కార్యకర్తలతో భారీ సంఖ్యలో తరలివచ్చి నామినేషన్లు వేశారు వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ కుమార్ గుప్తా బి అంజయ్య వారాల గణేష్ బి శ్రీనివాస్ గౌడ్ ఆగం రమేష్ గౌడ్. ఈ రాజు గౌడ్ కార్యకర్తల నాయకులు తదితరులు ఉన్నారు

# వలస ఓటర్లకు అభ్యర్థుల ఫోన్..!

**తుంగతుర్తి,డిసెంబర్ 05, మన సాక్షి:**

తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని పలు మండలాలలోని ప్రజలకు మొదటి విడత పంచాయతీ ఎన్నికలు జరగనున్న గ్రామాలలో సర్పంచి వార్డు స్థానంలో బరిలో నిలిచిన అభ్యర్థులు వలస ఓటర్లపై దృష్టి పెట్టారు ఓటర్లకు ఫోన్లు చేయడమే కాకుండా ప్రసన్నం చేసుకుంటున్నారు.ఎవరెవరు వలసలు వెళ్లారు ఎక్కడెక్కడ ఉంటున్నారు. ఈనెల 11 సూర్యాపేట జిల్లాలోని ఎనిమిది మండలాల గల 159 గ్రామాలు 1442 వార్డులు యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆరు మండలాల్లో గల 153 పంచాయతీలు 1286 వార్డులు నల్గొండ జిల్లాలోని 14 మండలాల్లో గల 318 పంచాయతీలు 280 వార్డులకు తొలి విడత ఎన్నికలు జరగనున్నాయి. ఆయా గ్రామాల్లోని వారు ఉపాధి కోసం హైదరాబాద్ నిజాంబాద్ విజయవాడ ముంబై తదితర ప్రాంతాలకు వెళ్లారు బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్ లిస్ట్ దగ్గర పెట్టుకొని ఎవరెవరు వలస వెళ్లారు ఎక్కడెక్కడ ఉంటున్నారు వారి ఫోన్ నెంబర్ తెలుసుకొని వారిని కలిసేందుకు వెళుతున్నారు మీరు వస్తారా లేదా డబ్బులు పంపమంటారా అనే విషయాలు అడిగి తెలుసుకుంటున్నారు. రోజులు దగ్గర పడటంతో నిలబడ్డ సర్పంచులు వార్డు సభ్యులకు గుబులు పుడుతుంది. పలు మండలాలలో పలు గ్రామాల ప్రజలు వలసలు వెళ్లడంతో వారిని రప్పించడానికి ఖర్చుల మందం డబ్బులు ఇస్తామని ప్రాధేయపడుతున్నారు.వారి కీలకం నామినేషన్ల ఉపసంహరణ గడు ముగియడం పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటించడంతో గ్రామాలలో పంచాయతీ ఎన్నికల సందడి మరింత వేడెక్కింది అభ్యర్థుల ఇండ్లలో పండుగ వాతావరణం కనిపిస్తుంది ఓటర్లు ఎక్కడెక్కడ ఉన్నారనే సమాచారం జాబితాను తయారుచేసి తమ వైపునకు తిప్పుకునేందుకు రూట్లు వారీగా ఒక్కొక్క నాయకునికి బాధ్యతలు అప్పగిస్తున్నారు హైదరాబాద్ భీమండి నిజాంబాద్ విజయవాడ తదితర ప్రాంతాలలో ఉన్న గ్రామ ఓటర్లను తీసుకువచ్చేందుకు ప్రత్యేక ట్రావెల్ బస్సులు కారులను ముందస్తుగా బుక్ చేస్తున్నారు పోలింగ్ రోజున సుదూర ప్రాంతాల నుండి ఓట్లను తీసుకొని వాహనాలు ఆలస్యంగా కాకుండా ముందస్తు రూట్ మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నారు ఓట్లు వేయడానికి ప్రజలు సుఖంగా ఉండడానికి వారికి కావలసిన నగరాలను ఇస్తామని తైలాలు వేస్తున్నారు.

# హక్కుల సాధనకు కార్మికులు ఉద్యమాలు చేయాలి

**మిర్యాలగూడ, డిసెంబర్ 05, మన సాక్షి:**




హక్కుల సాధన కోసం కార్మికులు ఉద్యమాలు చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాల రాసేందుకు కొత్త చట్టాలను తీసుకువచ్చిందని విమర్శించారు. కార్మికుల సంక్షేమం కోసం ఉన్న అనేక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడెలను తీసుకురావడం వల్ల కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కార్మికులుకు అన్యాయం జరిగినప్పుడు ప్రశ్నించే తత్వం లేకుండా పోతుందని కనీసం సంఘాలు ఏర్పాటు చేసుకునే అర్హత కూడా ఉండకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త చట్టాల రద్దు కోసం

కార్మికులు బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులు ఐక్యంగా ఉండి ఉద్యమాలు నిర్వహించి కార్మిక వ్యతిరేక చట్టాలను తిప్పి కొట్టాలని కోరారు. అనంతరం యూనియన్ నూతన అధ్యక్షుడుగా షేక్ పాషాను ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సిఐటియు నాయకులు బావాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, అరుణ, బి ఎం నాయుడు, మంద రాజు, నశీర్, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వి.ఎన్ ఆశయాలను సాధించాలి

## - వర్ధంతి సభలో డబ్బికార్

**మిర్యాలగూడ, డిసెంబర్ 05, మన సాక్షి:**



అమరజీవి కామ్రేడ్ మల్లు వెంకట నరసింహ రెడ్డి ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వి.ఎన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఎర్రజెండా ఉద్యమ నిర్మాణం కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు. పార్టీ నిర్మాణం కోసం నిరంతరం పాటు పడ్డారని, కార్యకర్తలు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. భూసామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ పేద ప్రజల కోసం పని చేశారన్నారు. ఆయన ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, టూ టౌన్ కార్యదర్శి బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, రైతు సంఘం జిల్లా నాయకులు పగిడోజు రామ్మూర్తి, రామచంద్ర, కోడిరెక్క మల్లయ్య, కోటిరెడ్డి, లక్ష్మీనారాయణ, అరుణ, కౌసల్య, బి ఎం నాయుడు, మంద రాజు, రామారావు, చారి,కృష్ణయ్య, పాషా తదితరులు పాల్గొన్నారు

# రామసముద్రం ఎస్టీయు నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

**రామసముద్రం,డిసెంబర్ 05,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల ఎస్టీయూ ఎన్నిక ఈరోజు సాయంత్రం స్థానిక ఉన్నత పాఠశాలలో జరిగింది.మండల ఎస్ టి యు నూతన అధ్యక్షులుగా ఆయూబ్ ఖాన్ ప్రధాన కార్యదర్శి రమాదేవి ఆర్థిక కార్యదర్శిగా సురేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే మండల గౌరవ అధ్యక్షులుగా శివశంకర్ రెడ్డి అసోసియేట్ అధ్యక్షులుగా చెంగల్రాయ చారి అదనపు ప్రధాన కార్యదర్శిగా కేశవ్ కుమార్ మహిళా కన్వీనర్లుగా రాధమ్మ, కుసుమ, సిపిఎస్ కన్వీనర్లుగా కృష్ణమూర్తి, కృష్ణయ్య మైనార్టీ కన్వీనర్లుగా సయ్యద్ బాషా , ఇర్ఫాన్ ఉపాధ్యాయ వాణి కన్వీనర్ గా సుధాకర్, ఉపాధ్యక్షులుగా సోమశేఖర్, షాహిరా, రెడ్డమ్మ , జ్యోతి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వీరితో పాటు మరో 20 మందిని మండల కార్యవర్గంలో పదిమందిని జిల్లా కార్యవర్గంలో ఎన్నిక చేయడం జరిగింది.జిల్లా కౌన్సిలర్లుగా కడియాల మురళి ,సుబ్బారెడ్డి,ఈ. నరసింహులు ,అనిల్ కుమార్, మనోహర , ప్రకాష్ రెడ్డి, మహీదర్ రావు, జగన్నాథ్ రెడ్డి , వై. నరసింహులు, సుధాకర్ , వెంకట ప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికకు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ టి యు ఉపాధ్యక్షుడు కడియాల మురళి రాష్ట్ర కమిటీ కన్వీనర్ సుబ్బారెడ్డి ప్రధానోపాధ్యాయులు మహీదర్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎన్నికల నిబంధనల పై ప్రజలకు అవగాహన సదస్సు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ, డిసెంబర్ 05, మన సాక్షి:**



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని,పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ముందస్తు భద్రత చర్యలలో భాగంగా కనగల్ గ్రామంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై గ్రామ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, యువతకు ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్ ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.... ఎన్నికల ప్రచార సమయంలో ఇతరుల మనోభావాలు దెబ్బతీయకుండా వారి స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రచారం నిర్వహించుకోవాలని అన్నారు.ముఖ్యంగా యువత గొడవలలో పాల్గొని ఒక్క సారి కేసులు నమోదైతే వారు భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు అనర్హులవుతారని అలాగే ఇతర దేశాలకు కూడా వెళ్లలేరని తెలిపారు. కాబట్టి ఎటువంటి గొడవలలో పాల్గొనకుండా గ్రామంలో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకొనుటకు సహకరించాలని అన్నారు.ఇప్పటికే జిల్లాలో గత ఎన్నికలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిని బైండోవర్ చేయడం జరిగిందని వారి పై కదలికలపై నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు.ఎవ్వరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకుని దాడులకు గొడవలకు పాల్పడడం చేయకూడదు అన్నారు.ఎన్నికల సమయంలో అల్లర్లు, హింసాత్మక చర్యలు, ప్రతిష్టాభంగ ప్రచారాలు చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అమలు చేస్తూ, ప్రచారాలు సమయంలో, పోలింగ్ ను ముందురోజు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేలా సహకరించాలని అన్నారు. ఎలాంటి చట్ట వ్యతిరేకమైన ఎన్నికల ఉల్లాంఘన చర్యలు జరిగిన వెంటనే డయాల్ 100, స్థానిక పోలీస్ కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో చండూరు సిఐ ఆదిరెడ్డి, కనగల్ ఎస్సై రాజిరెడ్డి, గ్రామ ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ పోరులో విద్యావంతులు..!

**వెల్దండ,డిసెంబర్ 05,మన సాక్షి:**



పల్లె పాలనపై ఆసక్తితో పంచాయతీ ఎన్నికల పోరులో పలువురు ఉన్నత చదువులు చదివిన విద్యావంతులు బరిలో నిలిచారు. చదువులో రాణించినవారు రాజకీయ పరీక్షలో ప్రజల ఆశీస్సుల కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. మండలంలోని రాచూర్ సర్పంచి స్థానానికి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గోకమల్ల కరుణాకర్ బరిలో నిలిచాడు. ఆయన బీఏ బీఈడీ పూర్తి చేసి కల్వకుర్తి పట్టణంలోని ప్రైవేట్ పాఠశాల లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. అదే విధంగా తిమ్మినోని పల్లి సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ నుంచి మూడావత్ శారద 9 ఏళ్ల క్రితం ఎంటెక్ పూర్తి చేసి గృహిణిగా ఉంది. ఆమె ప్రత్యర్థిగా రాత్లావత్ కవిత సైతం డిగ్రీ పూర్తి చేసింది. చెరుకూరు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బచ్చాలకూర శ్రీనివాసులు బీఈడీ పూర్తి చేసి కల్వకుర్తి పట్టణం లో నర్సింగ్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. బర్కత్ పల్లి లో బీఆర్ఎస్ అభ్యర్థి నవ్య బిఈడి పూర్తి చేసింది. బొల్లంపల్లి గ్రామానికి చెందిన పకాడి. రామాంజనేయులు ( బీఏ, బీఈడి) గతం లో 2014లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీటీసీగా పోటీ చేసి 25 ఓట్ల స్వల్ప తేడాతో ఓటమి పాలై, నేడు బొల్లంపల్లి 7వ వార్డు సభ్యులుగా బరిలో నిలిచారు. ఇదే గ్రామంలో నుండి వద్యావత్ సంతోష్ ఎంఏ సోషియాలజీ సర్పంచ్ బరిలో నిలిచారు. ఉన్నతంగా చదివిన వీరికి ఎన్నికల్లో ఎలాంటి తీర్పు ఇస్తారో అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# గొడకొండ్లలో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా వెంకటయ్య..!

**చింతపల్లి,డిసెంబర్ 05,మన సాక్షి:**



చింతపల్లి మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన గొడకొండ్లలో స్థానిక సర్పంచ్ అభ్యర్థి కోసం బిఆర్ఎస్ పార్టీ తరపున ఇరువురు వ్యక్తులు పోటీ పడగా సీనియర్ నాయకులు కాశ గోని వెంకటయ్యకు పార్టీ అవకాశం కల్పించకపోవడంతో నాయకులు వెంకటయ్య భారతీయ జనతా పార్టీతో పొత్తు కుదుర్చుకుని బిజెపి, తెదేపా బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు సిద్ధమయ్యారు. శుక్రవారం తన అనుచర గణంతో ఎలక్షన్ క్లస్టర్ కేంద్రం గొడకొండ్ల గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ అభ్యర్థిగా కాశగోని వెంకటయ్య నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా సాయంకాలం గోడకొండ్ల గ్రామం నుండి మర్రిగూడ సెంటర్ వరకు పెద్ద ఎత్తున టపాకాయలు కాలుస్తూ భారీ జన సందోహంతో ర్యాలీ నిర్వహించారు.



# మెదక్ జిల్లాల్లో ప్రశాంతంగా స్థానిక సంస్థ ఎన్నికలు

**శివంపేట,డిసెంబర్ 05,మన సాక్షి:**

మెదక్ జిల్లాలో స్థానిక సంస్థ ఎన్నికల ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా స్థానిక సంస్థల సాధారణ పరిశీలకు రాలు భారతీ లక్పతి నాయక్ అన్నారు మండల కేంద్రమైన శివంపేట ఎంపీపీ కార్యాలయం స్థానిక సంస్థల నామినేషన్ల కౌంటర్లను రోజుకు ఎంత మంది అభ్యర్థులు నామినేషన్లు వేస్తున్నారు ఎన్నెన్ని నామినేషన్లు వేస్తున్నారని స్థానిక ఎన్నికల అధికారంలో అడిగి తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రశాంతంగా జరిగేటట్లు అన్ని చర్యలు తీసుకున్నాం ప్రశాంతక ఎన్నికలు జరుగుతున్నాయని ఆమె చెప్పారు. డీఎస్పీ నరేందర్ గౌడ్. ఆర్డిఓ మైపాల్ రెడ్డి. ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ తహసిల్దార్ కమలాద్రి. ఏ ఎం పి ఓ తిరుపతిరెడ్డి. సిఐ రంగాకృష్ణ. ఎస్సై మధుకర్ రెడ్డి. ఏఎస్ఐ సాయిలు ఎన్నికల సిబ్బంది దయానంద రెడ్డి. బాలచంద్రం. పోలీస్ సిబ్బంది తరిదారులు ఉన్నారు.

# సిపిఎం పార్టీలోకి చేరిక



**మిర్యాలగూడ, డిసెంబర్ 05, మన సాక్షి:**

ప్రజలకు కోసం పనిచేసే నాయకులకు ప్రజలు అండగా నిలువాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. మండలంలోని తక్కెలపాడు గ్రామంలో బిఆర్ఎస్ వార్డు అభ్యర్థి ఇద్దేబోయిన వెంకన్న శుక్రవారం సిపిఎం పార్టీలో చేరారు.ఆయన్ను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ చేస్తున్న ప్రజా ఉద్యమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజల కోసం పనిచేసే నాయకులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, మండల నాయకులు చౌగాని వెంకన్న, నాగయ్య, నరసింహుల సోమయ్య, సోమయ్య, చితకల సువార్త, శేఖర్ గుండు నాగయ్య, వెంకటయ్య, చౌగాని లింగయ్య, రామయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గీతా మందిర్‌లో ధనుర్మాస ఉత్సవాలు

**మిర్యాలగూడ, డిసెంబర్ 5, మన సాక్షి :**



మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం లో ఉన్న గీతా మందిర్ శ్రీకృష్ణ దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించనున్నారు. శుక్రవారం రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవాల కరపత్రం ఆవిష్కరించారు. ఈనెల 16వ తేదీ నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమవుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రామ్ శేఖర్, సెక్రెటరీ బోగవెల్లి వెంకటరమణ చౌదరి, జాయింట్ సెక్రటరీ ధనుంజయ, కోశాధికారి గందె రాము, స్టేట్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, ఆలయ అధ్యక్షుడు బండారు కుశలయ్య, ఉపాధ్యక్షులు గొల్ల వేణు, కమిటీ సభ్యులు జీవీడి ప్రసాద్, నీల రాము, యాదగిరి, కృష్ణమూర్తి, సాంబమూర్తి, చీదెళ్ల వెంకటేశ్వర్లు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న పార్టీలు..!

**అర్వపల్లి,డిసెంబర్ 05,మన సాక్షి:**



సర్పంచ్ ఎన్నికలలో అన్ని పార్టీల అభ్యర్థులు ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు. కొన్ని గ్రామాలలో పార్టీలతో సంబంధం లేకుండా వ్యక్తుల సహకారంతో ప్రచార%శీ% నిర్వహిస్తున్నారు. మండల పరిధిలో అనేక గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రూపులుగా ఏర్పడి ఒకరిపై ఒకరు పోటీ చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో స్వతంత్ర అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి వజ్జ వీరయ్య యాదవ్ అన్ని పార్టీల అభ్యర్థుల కంటే ముందు వరుసలో దూసుకుపోతున్నారు. జాజిరెడ్డిగూడెం ,పర్సయ్య పెల్లి, లోయ పెల్లి ,కొమ్మాలా ,కోడూరు, తిమ్మాపురం, కాసర్లపాడు, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలతో పోటీ పడుతున్నారు, పార్టీ గుర్తులు కాకపోవడంతో రాజకీయ నాయకులు గెలిచిన అభ్యర్థి మన పార్టీ ఓడిన వారితో సంబంధం లేదు అన్నట్టు ప్రవర్తిస్తున్నారు. చాలా చోట్ల పార్టీ అభ్యర్థుల కన్నా వ్యక్తిగత హోదాతోనే సర్పంచ్ అభ్యర్థులు ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామ స్థాయిలో తమకు పని చేసే నాయకుడిని ఎన్నుకునేందుకు ఓటర్లు ఇప్పటికే సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఎన్నికలు జరిగే రెండు మూడు రోజులు ముందు నిర్వహించే ఓటు మేనేజ్మెంట్ పని విధానం బట్టి గెలుపు ఓటములు నిర్ణయం ఉంటుంది. అధికార కాంగ్రెస్ పార్టీ తోపాటు ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ డి అంటే డి అని ఎన్నికల రణరంగంలో దూసుకుపోతున్నారు. చాలాచోట్ల అధికార కాంగ్రెస్ పార్టీ గ్రూప్ తగదాలతో సతమతం అవుతుంది. సర్పంచ్ ఎన్నికలలో సత్తా చాటితేనే జెడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీ సింగిల్ విండో ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుంది. ఈ ఎన్నికలలో అనుకున్న ఫలితాలు సాధించకపోతే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ తీసుకోవాల్సి వస్తుందని ప్రజలు అంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి



**కేతేపల్లి,డిసెంబర్ 05,మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిందని,స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కేతేపల్లి మండలంలోని పలు గ్రామాలలో ఆయన శుక్రవారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ సర్పంచి,వార్డ్ మెంబర్ల అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచార నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్టంలో ప్రజా ప్రభుత్వం వచ్చిందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సన్నబియ్యం, ఉచ్చిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యునిట్ కరెంట్, రేషన్ కార్డులు మంజూరు చేశామని,గ్రామంలో ఉన్న రోడ్లు, డ్రెయినేజీ పనులకు నిర్మాణం చేపడుతామని ఆయన తెలిపారు.నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, సర్పంచ్ అభ్యర్థి ని, వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నకరికల్ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, నకరికల్ పిఏసిఎస్. చైర్మన్ నాగులవ%శీ%చ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, ఆయా గ్రామాల సర్పంచ్, వార్డ్ మెంబర్లు అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ జన సందోహంతో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్

**చింతపల్లి,డిసెంబర్ 05,మన సాక్షి:**



చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంతపురి తండాకు చెందిన బి ఆర్ ఎస్ యువ నాయకులు కేతావత్ కిషన్ నాయక్ శుక్రవారం నామినేషన్ క్లస్టర్ కేంద్రం కుర్మేడ్ గ్రామపంచాయతీలో భారీ జన సందోహంతో వెళ్లి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఉత్సాహవంతుడైన యువకుడు కేతవత్ కిషన్ కు కాంగ్రెస్ పార్టీలో ఆకాశం ఇవ్వకపోవడంతో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, కేతావత్ బిల్యా నాయకుల ఆధ్వర్యంలో కేతావత్ కిషన్ నాయక్ గత నాలుగు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీని వీడి బి ఆర్ ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీకి సర్పంచ్ అభ్యర్థిగా బలమైన కాండేట్ దొరకడంతో ప్రశాంత్ పురి తండా వాసులు పెద్ద ఎత్తున కేతావత్ కిషన్ నాయక్ వెంట తరలివెళ్లి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

## సాయి ఈశ్వర చారి ఆత్మబలిదానం చాలా బాధాకరం

**మాడుగులపల్లి,డిసెంబర్ 05,మన సాక్షి:**



రిజర్వేషన్ విషయంలో బీసీలకు అన్యాయం జరిగిందంటూ సాయి ఈశ్వర చారి ఆత్మబలిజనం చేసుకోవడం చాలా బాధాకరమని పూరి బండి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం మాడుగులపల్లి కేంద్రంలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర రెండు ప్రభుత్వాలు బాధ్యత వహించాలని ఈశ్వర చారి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే కోటి రూపాయల ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రిజర్వేషన్ల విషయంలో బీసీలకు అన్యాయం జరిగిందంటూ హైదరాబాదులో పెట్రోల్ పోసుకొని సాయి ఈశ్వర చారి ఆత్మబలిదానం చేసుకోవడం చాలా బాధాకరమైన సంఘటనని ఊరి బండి శ్రీనివాస్ యాదవ్ అన్నారు.బీసీ హక్కుల కోసం ఉద్యమించాలి రాబోయే రోజుల్లో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.ఇలా ఆత్మ బలిదానాలు చేసుకోవడం సరికాదని యువత సమాజానికి ఎంత అవసరమని యువత ఇలా బలిదానాలు చేసుకోవడం సరికాదని అన్నారు.వారి కుటుంబానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోటి రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఊరిబండి సైదులు యాదవ్, కుంటిగొర్ల కోటేష్, వెంకన్న సుధీర్ నరేష్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**తుంగతుర్తి,డిసెంబర్ 05, మన సాక్షి:**



తుంగతుర్తి మండల కేంద్రంలోని సంగెం గ్రామంలో కలకోట్ల మల్లేష్ కు సర్పంచ్ అభ్యర్థిగా టికెట్ ఇవ్వడంతో తమ గ్రామాన్ని అభివృద్ధి చేస్తారని నమ్మకంతో ఈరోజు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆధ్వర్యంలో తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో,సంగెం బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్లు చెడుపాక వెంకన్న, ఇరుగు నగేష్, వేల్పుండ నాగార్జున్, చెరుపాక రవి,కలకోట్ల నాగరాజు, కలకోట్ల రవి, పాల్వాయి రాములు, చెడుపాక సునీల్, తుంగతుర్తి శాసనసభ్యులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏసమల్ల వెంకటయ్య సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గౌతమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కలకోట్ల మల్లేష్,సీనియర్ నాయకులు గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కలకోట్ల దాసులు, కలకోట్ల సైదులు, శ్రీను, మురళి, రమేష్,విష్ణు, సాయి,మహేందర్, మాజీ ఉపసర్పంచ్ లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**రామసముద్రం,డిసెంబర్ 05,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో తల్లి దండ్రులు,ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన తాహిసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్, ఎం ఈవో హేమలత, ఆంజనేయులు, హెచ్ ఎం లు, మునిస్వామి నాయక్, చిట్టిబాబు, హేమలత, వెంకటరమణ నాయుడు, కె. రమేష్ బాబు, వెంకటచలపతి రాజు, మెడికల్ ఆఫీసర్ జాహ్నవి,పాఠశాల కమిటీ చైర్మన్ లు కూటమి నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు, వీరికి ఘన స్వాగతం పలికారు. పాఠశాలలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణపై విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు.ఈకార్యక్రమాల్లో పాల్గొన్నా సీతారామస్వామి, పెద్దిరెడ్డి,స్థానికం రాజేష్, శివశంకర, రెడ్డెప్పరెడ్డి సోమశేఖర్ రెడ్డి, బి. నారాయణ,మట్లవారిపల్లె కిట్ట, బాలాజీ,నాగరాజు శ్రీనివాసులు సుబ్బు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**రామసముద్రం,డిసెంబర్ 05, మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రాజంపేట టిడిపి పార్టీ కార్యాలయంలో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ అందుకే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నందు ప్రజల నుంచి సమస్యల పట్ల ఆయన అర్జీలను చమర్తి స్వీకరించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొలువుతీరిన నాటి నుంచి ప్రజా దర్బార్ పేరిట ప్రజా సమస్యలు పరిష్కరించడానికి పెద్దపీట వేస్తున్నారని, అంతే కాకుండా ప్రజా దర్బార్ ప్రజల తక్షణ పరిష్కారం చూపే విధంగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సుబ్బ నరసయ్య నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మండల అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, సొసైటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి జీ.వి సుబ్బారాజు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ వైన్స్ కళకళ

**అర్వపల్లి,డిసెంబర్ 05,మన సాక్షి:**




తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలు సర్పంచ్ ఎన్నికలు రావడం, మద్యం కొత్త దుకాణాలు లైసెన్సులు రావడంతో,దుకాణ సముదాయాలు కల కలలుఆడుతున్నాయి. శుక్రవారం మండల కేంద్రంలోని మద్యం దుకాణాల ముందు మోటార్ సైకిల్ పెట్టే స్థలం లేక మద్యపాన ప్రియులు ఇబ్బందులు పడ్డారు. సర్పంచ్ ఎన్నికలలో అభ్యర్థులు ఓట్ల వేటలో పడ్డారు, పార్టీ అభిమానులు వ్యక్తిగత అభిమానులు తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు పట్టణాల నుండి పల్లెలకు తరలివచ్చారు. ప్రచారంతో పాటు సేద తీరేందుకు మండల కేంద్రమైన అర్వపల్లి లో వైన్స్ ముందు బారలు తీరారు.లక్షల రూపాయలు వెచ్చించి మద్యం దుకాణాలను తీసుకున్న నిర్వాహకులు ఈ ఎన్నికలలో లాభం చేకూరాలని చూస్తున్నారు

## గోడ పోస్టర్ ఆవిష్కరణ



**అర్వపల్లి,డిసెంబర్ 05,మన సాక్షి:**

గ్రామాలలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా గ్రామాలలో అనేక సంఘటనలు జరుగుతున్నాయి. అర్వపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిగా వ్యాపారవేత్త చిల్లంచర్ల విద్యాసాగర్ జనరల్ స్థానం నుండి పోటీ చేస్తున్నాడు. శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా నకిరేకల్ తుంగతుర్తి సూర్యాపేట మూడు నియోజకవర్గాలకు సంబంధించిన మూసి ప్రాజెక్ట్ తాజా మాజీ చైర్మన్ అల్వాల వెంకటస్వామి ముదిరాజ్ డోర్ పోస్టర్ ను గోడకు అంటిస్తూ కనిపించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిల్లంచర్ల విద్యాసాగర్ కు అనుకూలంగా చేస్తున్న ప్రచారాల భాగంగా డోర్ పోస్టర్లను అంటిస్తూ కనిపించారు.నిస్వార్థ నాయకుడు ప్రజలకు సేవ గుణం తెలిసిన మనిషి గనుక అందరం కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు.

## చేనేత కుటుంబాలను ఆదుకుంటాం..!

**రామసముద్రం,డిసెంబర్ 05,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా సిద్ధవటం మండలంలో చేనేత కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటానని,చేనేతలు ఆందోళన చెందవద్దని,భరోసా కల్పించారు. వీలైనంత ఆదుకుంటామని తెలియజేశారు.శుక్రవారం సిద్ధవటం మండలం మాధవరం ఉప్పరపల్లె మరియు పలు ప్రాంతాలను సందర్శించి ఇటీవల అకాల వర్షాల కారణంగా చేనేతల మగ్గాల గుంటల్లోకి నీరు చేరడంతో దెబ్బతిన్న మగ్గాల గుంతలను గ్రామాల్లో తిరిగి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం నుంచి అన్ని విధాల ఆదుకుంటామని,బాధితులకు ఆయన భరోసాని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ



**అర్వపల్లి,డిసెంబర్ 05,మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ మాత్రమే పనిచేస్తుందని, సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్ ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి తో కలిసి మాట్లాడారు. మండల కేంద్రంలో కూరగాయలు అమ్మే వారితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఉచిత కరెంటు, ప్రజలకు సన్న బియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, తో పాటు అనేక రకమైన సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి చెల్లంచర్ల విద్యాసాగర్, వార్డు సభ్యులు, సాయి ని కలమ్మ, నోముల కార్తీక్, మామిడి శ్రీనివాస్, మామిడి మల్లేష్, యువజన కాంగ్రెస్ నేత ఐదవ వార్డు అభ్యర్థి, మేడి సంపత్, అంకిరెడ్డి అంజి ముదిరాజ్, చింతలపాటి వెంకటమ్మ, లింగంపల్లి సైదులు ముదిరాజ్, అంకిరెడ్డి ప్రవీణ్, పాల్గొన్నారు

## తీదేడులో భారీ జన సందోహంతో నామినేషన్

**చింతపల్లి,డిసెంబర్ 05,మన సాక్షి:**



చింతపల్లి మండల పరిధిలోని తేడేడు గ్రామంలో మాజీ సర్పంచ్ కాయితి కవిత జితేందర్ రెడ్డి శుక్రవారం భారీ జన సందోహంతో వెళ్లి ఎన్నికల క్లస్టర్ కేంద్రం తీదేడు గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా కవిత జితేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తనకు పదవి వ్యామోహం ముఖ్యం కాదని,గ్రామంలోని ప్రజా సమస్యలే ముఖ్యమని,వారు పేర్కొన్నారు. తాను ఇటీవల ఐదు సంవత్సరాలు గ్రామ సర్పంచ్ గా సేవలందించాన ని ప్రస్తుతం తీదేడు గ్రామం (జనరల్ మహిళ కు ) అవకాశం దక్కడంతో గ్రామ ప్రజలు మరోసారి తనను ప్రోత్సహిస్తూ మరిన్ని సేవలు అందించేందుకు ముందుకు తీసుకెళుతున్నారు. గత రెండు సంవత్సరాల నుండి పదవి పూర్తయినప్పటికీ తాను గ్రామంలోనే ఉంటూ నేటి వరకు సేవా దృక్పథంతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో గ్రామ అభివృద్ధికి కృషి చేశానని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తనకు ఇచ్చిన ఈ అవకాశాని కి ప్రతి ఒక్కకార్యకర్తకు,గ్రామ పెద్దలకు, చిన్నలకు, శ్రేయోభిలాషులకు మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ మీ అమూల్యమైన ఓటు మరోసారి తనకు అందించి సేవ చేసే భాగ్యం కనిపిస్తారని కోరుకుంటున్నా నన్నారు.

## మల్కాజిగిరిలో.. ఆకాశన్నంటుతున్న

# అక్రమ నిర్మాణాలు

వ్యక్తపరుస్తున్నారు. ఇలాంటివారు అధికారులుగా ఉంటే మల్కాజిగిరి సర్కిల్ కు బదులు, అక్రమ నిర్మాణాల సర్కిల్ అనే పేరు వస్తుందని, ఉన్నతాధికారులు వీరి పై చర్యలు తీసుకొని, అక్రమ నిర్మాణాలని అధికారికంగా కూల్చివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.వీటిపై జోనల్ కమిషనర్ రవి కిరణ్ ని ఫోను ద్వారా వివరణ కోరగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని అక్రమ కట్టడాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారనే పూర్తి సమాచారం సమర్పించాలని ఏసీపి శ్రీనివాస్ కి ఆదేశాలు అందించాను అని అన్నారు. అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకుంటామని చెప్పారు.




# పెళ్లి వేడుకలో దుప్పి మాంసం

**బీ ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే తనయుడిదే కీలకం..?**

**దమ్మపేట, డిసెంబర్ 05, మన సాక్షి:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఓ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తనయుడి వివాహ విందులో దుప్పుల మాంసం వడ్డించినట్లు నెలకొన్న అనుమానాలకు చివరకు తెరలేచింది. వన్యప్రాణులను వేటాడిన ప్రధాన నిందితుడు అతడే అని దర్యాప్తులో తేలడంతో, సత్తుపల్లి అటవీశాఖ నిందితుడిగా పేర్కొంటూ అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ మేరకు అర్బన్ పార్క్ దుప్పుల వేట ఘటనతో వివాహ విందు దుప్పుల మాంసం సరఫరా మధ్య సంబంధం స్పష్టమైంది. ప్రాథమిక విచారణలో ఐదు దుప్పులను తుపాకులతో కాల్చి హతమార్చినట్లు నిర్ధారణ కాగా, వాటిని అతని వివాహ విందుకు తరలించి మాంసం వడ్డించిన విషయం వెలుగులోకి వచ్చింది.

విస్తృతంగా ఆహ్వానాలు ఉన్న ఈ విందుకు వన్యప్రాణుల వేటతో మాంసం సేకరించినట్టు అటవీశాఖ నిర్ధారించడంతో మాజీ ఎమ్మెల్యే తనయుడి పై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద పలు ఆరోపణలు నమోదు చేశారు.

**దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు :**

ఈ పరిణామానికి ముందు సత్తుపల్లి నీలాద్రి అర్బన్ పార్క్ పరిసరాల్లో జరిగిన దుప్పుల వేట కేసులో ప్రైవేట్ ఉద్యోగి గోపికృష్ణ, రాంప్రసాద్‌లను అదుపులోకి తీసుకోవడం, వారిని రిమాండ్‌కు పంపడం ప్రజల్లో అనుమానాలు రేకెత్తించింది. వేట జరిగిన రాత్రి



'వారాహి' స్టిక్కర్ ఉన్న వాహనం పార్క్‌లోకి ప్రవేశించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయినప్పటికీ, అప్పటివరకు ఆ వాహనం యజమాని, ప్రయాణికులు ఎవరో వెల్లడించకపోవడంతో దర్యాప్తుపై విమర్శలు వినిపించాయి. అయితే తాజాగా మాజీ ఎమ్మెల్యే తనయుడి కేసు నమోదు కావడం వల్ల ఈ ఇద్దరిని అరెస్టు చేయడం కూడా ఇదే వేట శ్రేణికి సంబంధించి, నేరానికి సహకరించిన కోణంలోనని అధికారులు స్పష్టంచేశారు. రెండు ఘటనలు పరస్పరం అనుసంధానమై ఉన్నాయని, అర్బన్ పార్క్‌లో వేట జరిగిన రాత్రి అక్కడి నుండి తీసుకువెళ్లిన దుప్పులే తదుపరి రోజున జరిగిన వివాహ విందులో ఉపయోగించబడ్డాయని అటవీశాఖ విచారణలో తేలింది.

**వేట ఎలా జరిగింది.?**

ఎఫ్ఐఆర్ నమోదు అయిన నేపథ్యంలో దర్యాప్తు గోప్యత, సీసీ కెమెరా ఫుటేజీ విడుదల ఆలస్యం, కీలక వ్యక్తుల వివరాల ప్రకటనలో వచ్చిన అపార్థాలు ప్రజల్లో కలిగించిన అనుమానాలు ఇప్పుడు తగ్గుముఖం పట్టాయి. అయితే వన్యప్రాణి సంరక్షణలో కీలక పాత్ర పోషించాల్సిన అటవీశాఖ ఇంత పెద్ద సంఘటనలో ప్రారంభ దశలలో స్పష్టత చూపకపోవడంపై పర్యావరణ ప్రేమికులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. వేట ఎలా జరిగింది? ఆయుధాలు ఎక్కడి నుండి వచ్చాయి? వేటలో ఇంకెవరెవరు పాల్గొన్నారు? వాహనాల ప్రయాణ వివరాలు ఎలా ఉన్నాయో అన్న అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

వాస్తవ నిందితుడు తేలడంతో కేసు మిస్టరీ వీడినప్పటికీ, సహనిందితుల పాత్ర, వేట నిర్వహణ పద్ధతి, వన్యప్రాణుల మాంసం సరఫరాలో ఉన్న మరింత కీలక విచారణ జరగాల్సి ఉంది.

**37 ఏళ్ల జైలు, వాహనాల స్వాధీనం**

దర్యాప్తులో మాజీ ఎమ్మెల్యే తనయుడి ప్రధాన వేటగాడిగా నిర్ధారణ కావడంతో, (Wild Life Protection Act) సెక్షన్లు అమలయ్యాయి. కనీసం 37 ఏళ్ల జైలు, వాహనాల స్వాధీనం, భారీ జరిమానాలు తప్పవని అధికారులు తెలిపారు. అర్బన్ పార్క్ నుంచి వివాహ విందు వరకు దుప్పుల వేటకు సంబంధించిన మొత్తం కథనం స్పష్టమవుతుండడంతో, ఈ కేసు ఖమ్మం జిల్లాలో అతిపెద్ద వన్యప్రాణుల వేట కుంభకోణంగా మారింది.అధికారులు పూర్తి నివేదిక విడుదల చేయాలని, ఈ కేసుకు సంబంధించి ఎవరైనా మినహాయింపు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆర్‌బిఐ మరోమారు

# కీలక నిర్ణయం




•రెపోరేటును మరో 25 బేసిస్ పాట్లు తగ్గింపు

•తాజా నిర్ణయంతో తగ్గనున్న రుణాల వడ్డీలు

ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి శుభవార్త ప్రకటించింది. కీలక వడ్డీ రేట్లను మరో 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తున్నట్టు పేర్కొంది. దీంతో రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. అయితే.. ఈ ఏడాదిలో ఇప్పటికే వడ్డీ రేట్లపై ఆర్బీఐ ట్రిపుల్ బొనాంజా ప్రకటించింది. ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో కీలక వడ్డీరేట్లపై 25 బేసిస్‌పాయింట్ల మేర తగ్గించింది. ఆ తర్వాత జూన్ నెలలో మరోసారి ఏకంగా 50 పాయింట్ల మేర కోత విధించింది. దీంతో 2025 ఏడాదిలోనే మొత్తం రెపో రేటు 1.25 మేర తగ్గింది. మొత్తంగా ఏడాది ముగింపు దశలో ఈ ఏడాది ఇప్పటికే వడ్డీ రేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించిన ఆర్‌బీఐ.. మరోసారి గుడ్‌న్యూస్ చెప్పింది. దీంతో రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. రూపాయి పతనం కొనసాగుతున్నప్పటికీ ద్రవ్యోల్బణం కనిష్ఠ స్థాయికి పడిపోవడం, వృద్ధిరేటు పెరగడంతో రేట్ల కోత చేపట్టినట్లు మల్హోత్రా వెల్లడించారు. వడ్డీ రేట్లను తగ్గించడంతో గృహ, వాహన రుణ గ్రహీతలకు మరికొంత ఉపశమనం లభించినట్లయ్యింది.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**శివంపేట,డిసెంబర్ 05,మన సాక్షి:**



స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎవరైనా ఎన్నికల కోడ్లను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ చెప్పారు. మండల కేంద్రమైన శివంపేటలో ఎంపీపీ కార్యాలయంలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు క్యూలైన్ ద్వారా నిలబడి నామినేషన్లు వేయాలని వారికి ఆయన సూచించారు శాంతి భద్రతాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేటట్లు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు ఆయన వెంట ఆ సీఐ రంగాకృష్ణ. ఎస్సై మధుకర్ రెడ్డి. ఏఎస్ఐ సాయిలు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**మాడుగులపల్లి,డిసెంబర్ 05,మన సాక్షి:**



మాడుగులపల్లి మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీకి జోరు కొనసాగుతోంది. మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు గౌని నిరంజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరినట్లు నేతలు తెలిపారు. తోపుచర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు షేక్ యూసఫ్, షేక్ ఖాసీం,వల్లెపు వీరయ్య,వల్లెపు శ్రీను, వల్లపూదాసు యాదయ్య తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా గడ్డం పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఆకట్టుకోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నారని తెలిపారు.

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తోపుచర్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నన్నెబోయిన పార్వతమ్మ లింగయ్య యాదవ్ గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అహర్నిశలు కృషి చేస్తుందన్నారు అందులో భాగంగానే గ్రామంలోని వివిధ వార్డులలో కాంగ్రెస్ శ్రేణులు విస్తృత ప్రచారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గౌని నిరంజన్, ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, పిట్టల శీను,సామ రాజు, బొప్పని నగేష్, నన్నెబోయిన లింగయ్య యాదవ్,ఎస్ కే సర్దార్, రషీద్, రాచూరి యాదయ్య, వల్లపుదాస్ జనార్ధన్, గురువయ్య, సామ కోటయ్య, బొప్పని రవి, ప్రవీణ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్

**శివంపేట, డిసెంబర్ 05, మన సాక్షి:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో శివంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో ఆయా సర్పంచ్ వార్డ్ సభ్యుల నామినేషన్లు వేసిన వారిలో శివంపేట టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి రాజపేట వెంకటేశం.మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా నాయకులు. శివ పేట కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి వారాల గణేష్. నాయకులు నవీన్ కుమార్ గుప్తా బి అంజయ్య బి శ్రీనివాస్ గౌడ్ ఆగం రమేష్ గౌడ్ లు. రత్నాపూర్ వేమారెడ్డి. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గడ్డి ఆంజనేయులు.చెన్నాపూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఆకుల మల్లేశం. టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఆకుల పవన్ సూర్య.. దొంతి బీజేపీ సర్పంచ్ అభ్యర్థి మాల జంగం వీరమని. టిఆర్ఎస్ నవ పేట సర్పంచ్ అభ్యర్థి రంగా సురేష్ గౌడ్. చిన్న గొట్టిముక్కుల బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఎస్ నారాయణ రావు నాయకులు ఎం వి కిషన్ రావు నర్సింగరావు.. ఏదోలాపూర్ బిజెపి సర్పంచ్ అభ్యర్థి భూ రెడ్డి దేవేందర్ రెడ్డి. శివంపేట కాంగ్రెస్ రెండవవాడు సభ్యులు ఈసారపు ప్రభావతి శ్రీనివాస్ గౌడ్. గుండ్లపల్లి టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి చిట్టబోయిన సుజాత మహేందర్. పిలుట్ల కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బండారు గంగాధర్. బండారు సాయికిరణ్ లు. నవాబుపేట టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఏనుగు అశోక్ రెడ్డి. చెన్నాపూర్ ఆరవ వాడు సభ్యులు సింగిరెడ్డి శ్రీలత రాజిరెడ్డి. కొత్తపేట సర్పంచ్ అభ్యర్థి నింగర పోయిన రాములు. బి క్యా తాండ జిపి సర్పంచ్ అభ్యర్థి దేవసోత్ ఇండిపెండెంట్ అభ్యర్థి దేవసోత్ భారతి. ఉసిరిక పల్లి బిజెపి సర్పంచ్ అభ్యర్థి సాదుల మల్లమ్మ అశోక్ షాదుల్లా. పాంబండ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి సమత వేణుగోపాల్ రెడ్డి. ఉసిరిక పల్లి టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మర్రి సుజాత కృష్ణారెడ్డి. గంగాయిపల్లి టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి రాజా లింగం. నాయకులు పవన్ గుప్తా. పోతుల్లా బొగుడ టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గిద్దే భవాని. లచ్చిరెడ్డి గూడెం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఆలేటి ఉమాదేవి శ్రీనివాసరెడ్డి. చంది ఇండిపెండెంట్ సర్పంచి అభ్యర్థి తలారి నాగేష్. జిల్లా సిఐటి అధ్యక్షులు మహేంద్రరెడ్డి నాయకులు తదితరు. బిజిలిపూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి షేక్ నజియా బేగం జహంగీర్. నాయకులు నవీన్ కుమార్ గుప్తా. కాజా పాషా షేక్ చాంద్. లు ఆయా గ్రామాల నుండి సర్పంచుల అభ్యర్థులు గ్రామపంచాయతీ పాదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్ వేసినట్లు మండల ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ. ఎంపీ ఓ తిరుపతిరెడ్డి రిటర్నింగ్ అసిస్టెంట్ అధికారులు బాలచంద్రం. దయ నంద రెడ్డి. సిబ్బంది అభ్యర్థులు తదితరులు ఉన్నారు

## ఆలూర్‌లో వ్యక్తి దారుణ హత్య..!



**ఆర్మూర్,డిసెంబర్ 05,మన సాక్షి:**

నిజామాబాద్ జిల్లా ఆలూర్ మండల కేంద్రంలో అర్ధరాత్రి దారుణ హత్య సంఘటన చోటుచేసుకుంది. ఒక్కసారిగా గ్రామ ప్రజలను షాక్‌కు గురిచేసింది. పోలీసుల వివరాల ప్రకారం గొల్ల పెద్ద గంగారం(49)ను గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం ఉదయం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో హతమార్చి ఉండొచ్చని తెలిపారు. మృతుడు గొల్ల పెద్ద గంగారం బయట నిద్రిస్తున్న సమయంలో బలమైన ఆయుధాలతో అతడి తలపై కొట్టి చంపారని తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. హత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని అన్నారు. అసలు ఎవరు చంపారు. ఎంతమంది పాలుపంచుకున్నారు? అనే దానిపై పలు కోణాల్లో విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గొల్లపల్లి సర్పంచ్ అభ్యర్థిగా శ్రీనివాస్ నామినేషన్



**చింతపల్లి,డిసెంబర్ 05,మన సాక్షి:**

చింతపల్లి మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా అనంతుల శ్రీనివాస్ గౌడ్ పెద్ద ఎత్తున జన సందోహంతో తరలి వెళ్లి కుర్మేడ్ ఎన్నికల క్లస్టర్ కేంద్రంలో గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై విశ్వాసంతో సర్పంచ్ అభ్యర్థిగా తన కు అవకాశం కల్పించడం

పట్ల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ సమస్యలే లక్ష్యంగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి తన సహాయ శక్తులకు కృషి చేస్తానని గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటును నిండు మనసుతో తనకు వేసి దీవించాలని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలి

**అందోలు, డిసెంబర్ 05,మన సాక్షి:**



విద్యార్థులు లక్ష్యాన్ని పెట్టుకొని చదివితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం మంత్రి దామోదర్ రాజనర్సింహా జన్మదినాన్ని పురస్కరించుకొని అందోల్ – జోగిపేట పట్టణం లో పర్యటించారు. తన పుట్టిన సందర్భంగా జోగిపేట లో ఉన్న కస్తూరిభా బాలికల విద్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కేజీబీవీ విద్యార్థులు , నర్సింగ్ కళాశాల విద్యార్థినీలతో కలసి కేకు కట్ చేశారు. విద్యార్థినిలతో కలసి సహపంక్తి భోజనం చేశారు . మంత్రి దామోదర్ రాజనర్సింహా స్వయంగా విద్యార్థినులకు భోజనం వడ్డించారు. బాలికలు అన్ని రంగాలలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థినిల కోసం ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే డా . సంజీవ రెడ్డి , రాష్ట్ర చైర్మన్ గిరిధర్ రెడ్డి , మెదక్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , మెదక్ , సంగారెడ్డి జిల్లాల గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు సుహాసిని రెడ్డి , అంజయ్య , మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఎం. జగన్ మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి , కొప్పుల లక్ష్మి శేషా రెడ్డి , మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గాండ్ల హనుమాన్లు, మాజీ ఎంపిటిసి రమేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య , మాజీ కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, పట్లోళ్ల రేఖా ప్రవీణ్, డి. శంకర్, కె. నాగరాజు, చందర్, దుర్గేష్, లక్ష్మణ్, రామకృష్ణ, హరికృష్ణ గౌడ్, ఆత్మ డైరెక్టర్ లు చిట్యాల మధు, యాదయ్య ఖాలేద్ , నాయకులు శ్రీధర్, శ్రీనివాస్,సతీష్,కృష్ణ అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , నియోజక వర్గ ముఖ్య నాయకులు , అభిమానులు పాల్గొన్నారు .

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.